కర్నూలు । నంద్యాల
వార్త
8 జూలై , 2023 శనివారం పేజీలు 4

# ఈనెల 28న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- రాయలసీమను కాపాడుకునేందుకు కలసికట్టుగా పోరాటమే శరణ్యం : బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి**



**నంద్యాల, జూలై 7, ప్రభాతవార్త:** రాయలసీమకు రావాల్సిన సాగు నీరు,న తాగునీరు, నిధులు, నియమకాల్లో సమాన వాట కోసం రాయలసీమకు జరుగున్న అన్యాయాలపై ప్రజలను చైతన్యవంతులు చేస్తు ఈప్రాంత అభివృద్ధికి పాలకులు చేస్తున్న మోసాన్ని ఎండగట్టేందుకు ఈనెల 28వ తేదిన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. కర్నాటక రాష్ట్రంలో అప్పర్‌భద్ర ప్రాజెక్ట నిర్మిస్తే కర్నూలు - కడప (కెసికెనాల్) కాల్వకు చుక్క నీరు దిగువకు రాదని ఆయకట్టుకు నీరు అందక రైతులు అల్లాడే పరిస్థితి వస్తుందని తాగునీటికి కూడ కటకటగా ఏర్పడుతుందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సరిహద్దులో ఉన్న సంగమేశ్వరం వద్ద కృష్ణానదిపై తీగెల వంతెన (ఐకానిక్ బ్రిడ్జి)వల్ల రాయలసీమ ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని ఈప్రాంతంలో బ్యారేజ్ కమ్ బ్రిడ్జి నియమిస్తే 70 టిఎంసిల నీరు నిల్వ చేసుకునే అవకాశం ఉండడంతో పాటు రాయలసీమ ప్రాజెక్టులకు నీరు అందుతూ రైతులు సంతోషంగా ఉండే పరిస్థితి వస్తుందని సాగు, తాగునీటి కష్టాలు తొలగి కరువు వలసలు ఆగిపోతాయని అభిప్రాయపడ్డారు. ఛలో ఢిల్లీ కార్య క్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతిఒక్క రైతు ముందుకు రావాలని కోరారు. గత 6 నెలల కాలంగా రాయలసీమ ప్రాంతలోని ప్రతిపల్లెలోను తిరిగి రైతులను చైతన్యవంతులను చేశామని సంతకాల సేకరణతో ఉద్యమానికి శ్రీకారం చుట్టామని లక్షలాది మంది రైతులతో సేకరించిన సంతకాలను ఢిల్లీలోని అధికార పార్టీ పెద్దలకు ప్రధానమంత్రి, జలవనరుల శాఖ మంత్రి ఇతరులకు వినతిపత్రాలు ఇచ్చేందుకు రావాలని కోరారు. సంగమేశ్వరం వద్ద నిర్మించే తీగల వంతెన కాకుండా బ్రిడ్జికమ్ బ్యారేజ్‌కే రాయలసీమ ప్రజలు కోరుకుంటున్నారు. సమావేశంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు పాల్గన్నారు. బండిఆత్మకూరు గ్రామ పెద్దలు బైరెడ్డి లక్ష్మీరెడ్డి, సుధాకర్‌రెడ్డి, కావేటి నారాయణ, చెదుల్లా చంద్రశేఖర్‌రెడ్డి, సీమ రామిరెడ్డి, ఇటుకల శ్రీనివాసరెడ్డి, నారాయణ, ఓబుల్‌రెడ్డి, కె ప్రతాప్‌రెడ్డి, ఎంవి రమణారెడ్డి, గొల్ల చిన్ననారాయణతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రేమ జంట ఆత్మహత్య..!

**- యువకుడు పురుగుమందు సేవించి.. యువతి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన వైనం**
**- ఒకరిది ఎమ్మిగనూరు మండలం.. మరొకరిది తిరుపతి జిల్లా వాసిగా గుర్తింపు**

**పట్టణంలోని పాత బస్టాండు వద్ద శ్రీనివాసభవన్ లాడ్జిలో ప్రేమ జంటలో పురుగుమందు సేవించి ఒకరు, ఫ్యాన్‌కు ఉరి వేసుకొని మరొకరు మృతిచెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. టూటౌన్ సీఐ శ్రీవాఆసనాయక్ తెలలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.**



**ఆదోనిటౌన్, జూలై07, ప్రభాతవార్త ;** ఎమ్మిగనూరు మండలం దైవందిన్నె గ్రామానికి చెందిన రాము(25), తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం పానబాకం గ్రామానికి చెందిన భాస్కర్ కుమార్తె మానస (24) ప్రేమించుకున్నారు. రాము తిరుపతిలో పని చేయడానికి వెళ్లి మానసతో పరిచయం ఏర్పరుచుకుని ఒకరినొకరు ప్రేమించుకున్నారు. రాముకు గత రెండు నెలల క్రితం మరొకరితో పెళ్లి కూడా జరిగిందని తెలిపారు. మానసకు ఇంకా పెళ్లి కాలేదు. గురువారం ఉదయం స్థానిక పాత బస్టాండు వద్ద ఉన్న శ్రీనివాసభవన్ లాడ్జిలో 309 నంబర్ గల రూమ్ తీసుకున్నరు. రాము పురుగుమందు సేవించగా, మానస ఫ్యాన్‌కు ఉరి వేసుకుని మృతిచెందారని తెలిపారు. శుక్రవారం ఉదయం లాక్ అవుట్ చేయాల్సిన వారు ఇంకా రాలేదని కాఫీ, టీకి కూడా ఎలాంటి ఫోన్ చేయలేదని హోటల్ సిబ్బంది రూమ్ వద్దకు వెళ్లి తలుపు తట్టినా కూడా పలకలేదు. దీంతో వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే లాడ్జి వద్దకు పోలీసులు చేరుకొని తలుపును పగలగొట్టి చూశారు. ఒకరు ఫ్యాన్‌కు ఉరి వేసుకొని, మరొకరు పురుగుమందు సేవించి మృతిచెందినట్లు సీఐ శ్రీనివాసనాయక్ నిర్ధారించారు. అయితే మృతికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు విలేకరులకు తెలిపారు.



# అయ్యా.. సాగునీరు కెనాల్‌కు ఎప్పుడు..!

**- ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా.. ముఖం చాటేసిన వర్షాలు**

**ఖరీఫ్ సీజన్ ప్రారంభమయి నెలరోజులు కావస్తుంది. రైతుల చూపు అకాశం వైపు చుస్తున్నారు. పొలాలు దున్నుకొని సేద్యం చేసుకొని సాగునీటి కోసం రైతులు ఎదురుచుస్తున్నారు. నారుమళ్లు వేసుకొని మడులు కట్టుకొని పంటలు వేసుకోవడానికి సిద్దంగా ఉన్న రైతులకు కర్నూలు-కడప కాల్వ బోసిపోయినట్లు ఉండడంతో రైతుల బాధ వర్ణనాతీతం. వర్షాలు గత ఏడాది కంటే ఈ ఏడాది చాల తక్కువవర్షపాతం నమోదు కావడంతో శ్రీశైల జలాశయంతో పాటు రాయలసీమలోని తెలుగుగంగ, గాలేరినగరి, సుంకేసుల రిజర్వాయర్, గోరుకల్లు రిజర్వాయర్, అలగనూరు రిజర్వాయర్లు నీరు లేక వెలవెలబోతున్నాయి. నీటిపారుదల అధ్వర్యంలో నిర్వహించే సలహా మండలి సమావేశం ఎప్పుడు నిర్వహిస్తారో, ఎప్పుడు కెసికాల్వలకు తెలుగుగంగకు నీరు వదులుతారా అని రైతులు ఎదురుచుస్తున్నారు.**

**నంద్యాల, జూలై 7, ప్రభాతవార్త :** ఖరీఫ్ సీజన్ మొదలై కొన్ని రోజులు గడిచినా సకాలంలో వర్షాలు కురువకపోవడం, వరి సాగు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జూలై మాసంలో వరినారు పెంపకం చేసి నాట్లు వేసేందుకు సిద్దంగా ఉన్నప్పటికి సాగునీరు లేక రైతులు అకాశం వైపు ఎదురుచుపులు చుస్తున్నారు. నైరుతి ఋతుపవనాలు సకాలంలో వచి ్చనప్పటికి వాతావరణంలో వచ్చిన ఎలోనా మార్పులకు వర్షాలు కురువడం లేదని శాస్త్రవేత్తలు అభి ప్రాయపడుతున్నారు. బంగాళఖాతంలో ఏర్పడిన తుఫాన్ మూలంగానే అడపాదడపా వర్షాలు పడుతున్నాయి కానీ పొలం సాగుచేసేంత వర్షం పడకపోవడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. గత ఏడాది ఖరీఫ్ సీజన్‌లో జూలై మాసం చివరికి వరినాట్లు కూడ పూర్తి అయ్యాయని కెసికెనాల్, తెలుగుగంగ, గాలేరినగరికి పూర్తిగా నీరు వదిలారని రైతులు అభిప్రాయపడ్డారు. కర్నూలు-కడప కాల్వ కింద 4820 హెక్టార్లు భూమి సాగులో ఉంది. ఎగువప్రాంతమైన హోస్‌పేట్ డ్యామ్‌లో నీరు పుష్కలంగా ఉన్నప్పటికి దిగువనున్న సుంకేసుల ప్రాజెక్టుకు నీరు వదిలేందుకు నాయకులు, అధికారులు చర్యలు తీసుకోవడంలో అలసత్వం వహిస్తున్నారని రైతులు అభిప్రాయపడుతున్నారు. బోర్లు, బావుల కింద సాగుచేసిన వరినార్లు సిద్దం కావడంతో నాట్లు వేసేందుకు సిద్దమయ్యారు. కెసికెనాల్ కింద రైతులు వరినారుమళ్ల పోశారు. దీంతో రైతుల్లో ఓ ఆందోళన వ్యక్తం అవుతుంది. కెసికెనాల్‌కు నీరు రాకపోవడంతో కనీసం నారుమళ్లను బ్రతికించుకోవడానికి కొంతమేర సాగునీరు అదించి తమ నారుమళ్ళను కాపాడాలని అధికారులకు విన్నవించుకుంటున్నారు.





# ఘనంగా శ్రీ జయతీర్థుల.. మధ్యారాధన వేడుకలు

**మంత్రాలయం, జూలై 7, ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్రంలోని అనెగొందిలో వెలసిన శ్రీ జయతీర్థుల మధ్యారాధన వేడుకలు శక్రవారం ఘనంగా జరిగాయి. మంత్రాలయం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ముందుగా పీఠాధిపతి ఈ పూజలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ వేడుకల్లో భాగంగా శ్రీ జయతీర్థుల బృందావనానికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రధాన రహదారిపై అశేష భక్తుల మధ్య మహా రథోత ్సవం నిర్వహించారు. ఈ వేడుకల్లో వేలాదిమంది భజన మండలి భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు. పురోహితులు, పండితులచే భక్తులకు ప్రవచనాలు అందించారు. మూల రాములకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మహా మంగళ హారతి చేశారు. అనంతరం అలంకార సంతర్పణ చేసి తరలివచ్చిన భక్తులకు ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.



# అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు..: మంత్రి జయరాం

**ఆలూరు, జూలై 7, ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన మోహన్‌రెడ్డి అర్హులైన ప్రతిఒక్కరికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎం కొట్టాల గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో మంత్రి పాల్గొని దరఖాస్తు చేసుకున్న వారందరికి కుల ధృవీకరణ పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ జగనన్న సురక్ష ముఖ్య ఉద్దేశ్యం ప్రజలకు అవసరమైన 11 రకాల పత్రాలను ఉచితంగా అందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. గతంలో ఈ సర్టిఫికేట్ల కోసం మండల కేంద్రంలోని కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండేదన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష ద్వారా ఇంటి వద్దకే ప్రజలకు ఉచితంగా మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. అనంతరం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎం కొట్టాల, కె కొట్టాల గ్రామాల్లో మంత్రి పాల్గొన్నారు. మంత్రి ప్రతి ఇంటికి వెళ్లి గత మూడేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వారికి వివరిస్తూ ప్రజలతో మమేకమై వారి సమస్యలను అక్కడికక్కడే క్షేత్రస్థాయిలో పరిష్కరించారు. అనంతరం గ్రామంలో ఉండే సమస్యలను గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకురాగా మంత్రి సానుకూలంగా స్పందించి తాగునీటి కొరకు రూ.10లక్షలు మరియు మౌలిక సదుపాయాలైన డ్రైనేజీ, సిసిరోడ్ల నిర్మాణం కొరకు రూ.10లక్షలు మంజూరు చేశారు. గ్రామ సర్పంచ్ రాజశేఖర్, తహశీల్దార్ రామాం జనేయులు, ఎంపిడిఓ అల్లాబకాష్, మంత్రి సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి, జడ్‌పిటిసి ఏరూరు శేఖర్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఈరన్న, వైస్ ఎంపిపి శ్రీరాములు, మండల కన్వినర్ వీరేష్, నాయకులు ఆంజనేయ, గోవిందరాజులు పాల్గొన్నారు.



# దొంగనోట్లు చలామని చేసే ముఠాపై అప్రమత్తంగా ఉండండి

**నంద్యాల క్రైం, జూలై 7, ప్రభాతవార్త:** దొంగనోట్లు చలామణి చేసే ముఠాపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి సూచించారు. గత కొద్దిరోజులుగా మీ దగ్గర ఉన్న డబ్బులకు రెట్టింపు డబ్బులు ఇస్తామని మోసగాళ్లు వచ్చారని తెలిపారు. శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయం నుండి పత్రికా ప్రకటన విడుదల చేశారు. రిజర్వ్‌బ్యాంకు అఫ్ ఇండియా 2 వేల నోట్లు రద్దుచేస్తున ్నట్లు ప్రకటించింది. దొంగనోట్ల చలామణిచేసే ముఠా అడ్డు అదుపులేకుండా ప్రజలను వివిధ మార్గాల ద్వారా మోసం చేస్తున్నారని తెలిపారు. మా వద్ద నున్న డబ్బులను చలామణి చేస్తే మీకు రెట్టింపు డబ్బులు ఇస్తామని మీ వద్ద చలామణిలో ఉన్న డబ్బు మాకు ఇస్తే వాటికి బదులుగా డబు ్బలు ఇస్తామని అత్యాస చూపించి మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. వాట్సాప్ దా ్వరా నోట్ల కట్టలను విడియోతీసి పంపించి ఆశ చూపిస్తున్నారు. ఈవిధంగానే కాక మరియు ఇతర మార్గాల ద్వారా కూడ మోసం చేసే అవకాశం ఉంటుందన్నారు. నంద్యాల జిల్లా ప్రజలు తొందరగా డబ్బు సంపాదించాలనే అత్యాసకు పోయి విలువైన ధనాన్ని కోల్పోవడమే కాకుండా సమయాన్ని వృదాచేసేకొని చట్టం దృష్టిలో నేరస్థులవుతారని పేర్కొన్నారు. ఏవరైనా 2 వేల నోట్లుకు బదులుగా ఐదు వందల నోట్లు ఇస్తామని చెప్పిన వారి సమాచారాన్ని 9194987020, 100 సమాచారాన్ని ఇవ్వాలన్నారు. వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.



# అప్పుల బాధతో.. రైతు ఆత్మహత్య..!



**తనకున్న పొలంలో వ్యవసాయం చేసే నిమిత్తం సుమారు రూ.10 లక్షలు అప్పులు చేశాడు. అయితే పంటలు సకాలంలో పండక పోవడంతో అప్పులు ఎలా తీర్చాలో తెలియక కుమిలి పోయేవాడు. అప్పులు ఇచ్చిన వారి ఒత్తిడిలు అధికం కావడంతో ఏమి చేయాలో తెలియక జీవితంపై విరక్తి చెంది తమ ఇంటిలో ఉన్న క్రిమి సంహారక మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.**

**బ్బునదొడ్డి(మంత్రాలయం), జూలై 7, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం మాధవరం పోలిస్ స్టేషన్ పరిధిలోని 52-బసాపురం మజారా గ్రామమైన దిబ్బనదొడ్డి గ్రామంలో అప్పుల బాధ తాళలేక ఓ రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. మాధవరం ఎస్ఐ కిరణ్‌బాబు తెలిపినవివరాల మేరకు గ్రామానికి చెందిన బోయ పెద్ద హనుమంతు(53) తనకున్న పొలంలో వ్యవసాయం చేసే నిమిత్తం సుమారు రూ.10 లక్షలు అప్పులు చేశాడు. అయితే పంటలు సకాలంలో పండక పోవడంతో అప్పులు ఎలా తీర్చాలో తెలియక కుమిలిపోయేవాడు. అప్పులు ఇచ్చిన వారి ఒత్తిడిలు అధికం కావడంతో ఏమి చేయాలో తెలియక జీవితంపై విరక్తి చెంది తమ ఇంటిలో ఉన్న క్రిమి సంహారక మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి భార్య శాంతమ ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆత్మహత్యకు పాల్పడ్డ రైతు కుటుంబాన్ని ప్రభుత్వం



# జగన్నాథగట్టు ప్రాంతానికి మౌలిక వసతులు

**: అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.జి.సృజన**

**కర్నూలు, జులై 07, ప్రభాతవార్త :** జగన్నాథగట్టు ప్రాంతానికి నీటి వసతి, ఇతర మౌలిక వసతులతో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ రూపొందించాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అధికారులను ఆదేశించారు. శుక్రవారం జగన్నాథగట్టు హౌసింగ్ లే అవుట్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జగన్నాథ గట్టు ప్రాంతానికి నీటి సదుపాయం, మౌలిక వసతుల కల్పన పై జిల్లా కలెక్టర్ అధికారులతో చర్చించారు... ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగన్నాథ గట్టుపై ఇప్పటికే త్రిబుల్ ఐటీ, క్లస్టర్ యూనివర్సిటీ, లా కాలేజీ, హౌసింగ్ లే అవుట్ ఉన్నాయని, వీటితో పాటు భవిష్యత్తు లో మరిన్ని ప్రాజెక్టులు వచ్చే అవకాశం ఉన్నందున, ఇక్కడ నీటి వసతి కోసం శాశ్వతమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.. భవిష్యత్ అవసరాల కోసం రానున్న 50 సంవత్సరాల వరకు ఈ ప్రాంతంలో ఎలాంటి నీటి ఎద్దడికి తావు లేకుండా మాస్టర్ ప్లాన్ ను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ఇందుకోసం కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చైర్మన్ గా కమిటీని ఏర్పాటు చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.. ఈ కమిటీలో కుడా వైస్ చైర్మన్, ఇరిగేషన్ ఎస్ ఈ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ, డిపిఓ, హౌసింగ్ పిడి, పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ, ఏపీఎంఐపి పిడి, కర్నూలు ఆర్డీవో సభ్యులుగా ఉంటారని కలెక్టర్ ఈ ఉత్తర్వుల్లో తెలిపారు. జగన్నాథ గట్టు మొత్తానికి నీటి అవసరాల నిమిత్తం మాస్టర్ ప్లాన్ రూపొందాల్సిందిగా కలెక్టర్ కమిటీ ని ఆదేశించారు.. ఈ అంశంపై సవివరమైన నివేదికను వారం లోపు తనకు సమర్పించాలని కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు... అలాగే జగన్నాథ గట్టు ప్రాంతంలో ఉన్న నిర్మాణాలకు సరైన రోడ్డు సౌకర్యం ఏర్పాటుకు కూడా మాస్టర్ ప్లాన్ రూపొందించి ఈ అంశంపై కూడా వారంలోపు సవివరమైన నివేదికను తనకు సమర్పించాలని కుడా వైస్ చైర్మన్, ఆర్ అండ్ బి ఎస్ ఈ లను కలెక్టర్ ఆదేశించారు.. అనంతరం జిల్లా కలెక్టర్ టివీ9 కాలనీని పరిశీలించారు. జిల్లా కలెక్టర్ గారి వెంట కర్నూలు ఆర్డీఓ హరిప్రసాద్, కుడా వైస్ ఛైర్మన్ సూర్య ప్రతాప్ నారాయణ రెడ్డి, హౌసింగ్ పిడి వెంకట నారాయణ, ఇరిగేషన్ ఎస్ఈ రెడ్డి శేఖర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ ఉమాపతి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వర రావు, డిపిఓ నాగరాజు నాయుడు, హౌసింగ్ ఈఈ నాగరాజు, కర్నూలు తహశీల్దార్ శివరాముడు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల వద్దకే పాలన :ఎమ్మెల్యే

**మద్దికెర, జూలై 7, ప్రభాతవార్త** వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల వద్దకే పాలన అందిస్తున్నారని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎం అగ్రహారం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం రెండోరోజు కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీదేవి పాల్గొన్నారు. గ్రామంలో గడప గడపకు తిరుగుతూ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా..అని అడిగి తెలుసుకుని అలాగే వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం కుల, మత, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేందుకు సచివాలయాలను ఏర్పాటు చేసి 50ఇళ్లకు ఒక వాలంటరీని నియమించడం జరిగిందన్నారు. గ్రామంలో ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకొస్తే సమస్య పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి మురళీధర్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ మల్లికార్జునయాదవ్, వైస్ ఎంపిపి మహేష్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, నాయకులు, కర్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటరీలు పాల్గొన్నారు.



# హోటళ్లను తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు

**- ఎనిమిది హోటళ్లకు జరిమానా విధించిన విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ**

**ఆదోనిటౌన్, జూలై07, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణంలోని ఎనిమిది హోటళ్లను అకస్మాత్తుగా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శుక్రవారం తనిఖీలు చేపట్టారు. రీజనల్ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి పూజిత ఆదేశాల మేరకు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎనిమిది హోటళ్లను తనిఖీలు చేసి రూ.1.90 లక్షలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ సీఐ సునీల్‌కుమార్ మాట్లాడుతూ పట్టణంలోని ఎనిమిది హోటళ్లలో అపరిశుభ్రమైన పరికరాలు వాడం, ప్రజల ఆరోగ్యానికి హానీ కలిగించినందుకు ఆయా హోటళ్లకు రూ.1.90 లక్షలు జరిమానా విధించామన్నారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగిస్తే హోటళ్ల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తమదృష్టికి తీసుకురావాలని సూచించారు.



ఆయనతో పాటు మున్సిపల్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రాజగోపాల్, విజిలెన్స్ సిబ్బంది, మున్సిపల్ అధికారులు ్ననరు.

# ప్రమాదవశాత్తూ వాటర్‌హీటర్ పట్టుకుని చిన్నారి మృతి

**బేతంచెర్ల, జూలై7, ప్రభాతవార్త:** అభంశుభం తెలియని ఓ చిన్నారి వాటర్‌హీటర్ పట్టుకుని మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల మేరకు రంగాపురం గ్రామానికి చెందిన ముద్దవరం అశోక్, ముద్దవరం రజినిల కుమారుడైన 18నెలల వేదాంత్ వాటంహీటర్ పట్టుకుని మృతి చెందాడు. తల్లిదండ్రులు కూలీ పనులు చేసుకుని వచ్చి స్నానం చేసేందుకు బకెట్ నీటిలో వాటర్ హీటర్ వేసి ఉంచి వారి వారి పన్నుల్లో నిమగ్నం కాగా అభంశుభం తెలియని వేదాంత్ ఆడుకుంటూ వాటర్‌హీటర్ పట్టుకుని మృత్యువాతకు గురయ్యాడు. ఇది గమనించిన తండ్రి అశోక్ వేదాంత్‌ను అక్కడి నుండి తీసేలోగానే మృతి చెందడంతో కుటుంబ సభ్యులతోపాటు బంధువులు కన్నీరుమున్నీరై విలపించారు.



# ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలను లభించాలన్నదే జగనన్న సురక్ష కార్యక్రమం లక్ష్యం : ఎమ్మెల్యే కాటసాని

**బనగానపల్లె, జూలై7, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని తిమ్మాపురం గ్రామంలో బనగానపల్లె ఎంపిడివో శివరామయ్య అధ్యక్షతన నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి మంజులవాణి, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసయాదవ్ పాల్గొన్నారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి గ్రామ సర్పంచ్ అల్లె సుప్రజ, వైసీపీ నాయకులు అల్లె సురేష్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఘనస్వాగతం పలికి హారతులు పట్టారు. అనంతరం జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో 820 మంది ధృవీకరణ పత్రాల కొరకు దరఖాస్తు చేసుకోగా 801 మందికి ప్రభుత్వం అందించే ధృవీకరణ పత్రాలను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తిమ్మాపురం గ్రామంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు రూ. 3.50కోట్లతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని అంతేకాకుండా జగనన్న సంక్షేమ పథకాలు ఈ గ్రామానికి రూ. 7కోట్లకు పైగా లబ్ధిపొందడం జరిగిందని తెలిపారు. అర్హులైన లబ్దిదారులకు వారి బ్యాంకు ఖాతాల్లోనే నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. జగనన్న అధికారం చేపట్టిన తరువాత రెండు సంవత్సరాలు కరోనా మహమ్మారితో ఆర్థిక వ్యవస్థ కుదేలైనప్పటికి కూడా ఇచ్చిన ప్రతి హామీని ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన పేదలకు కరోనా కష్ట కాలంలో కూడా అందించడం జరిగిందని తెలిపారు. గాంధీజీ కలగాన్న గ్రామస్వరాజ్యం ఏర్పడాలంటే గ్రామ సచివాలయాలు ఏర్పడాలనే లక్ష్యంతో గ్రామాల్లో ప్రతి 2వేల జనాభాకు ఒక గ్రామ సచివాలయ వ్యవస్థ తీసుకురావడం జరిగిందని వాటి ద్వారా వలంటీర్ల వ్యవస్థ, అర్హులైన ప్రతి పేదవాడిని గుర్తించి ఎటువంటి అవినీతికి తావులేకుండా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందేటట్లు గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకురావడం జరిగిందని తెలిపారు. గత టీడీపీ హయాంలో చంద్రబాబు నాయుడు 600 ఉచిత హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చకపోవడం జరిగిందని అదే మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా ప్రతిపక్ష నాయకుడిగా 3648కిలోమీటర్ల పాదయాత్ర చేసి ఆ పాదయాత్రలో ప్రజల కష్టసుఖాలను తెలుసుకుని ఇచ్చిన ప్రతి హామీని అధికారంలోకి వచ్చిన వెంటనే నెరవేర్చడం జరిగిందని అలాంటి నాయకుడికి మనమంతా



అండగా ఉండి మళ్లీ మనం ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. కావునా ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కూడా మంచి చేసే నాయకుడిని మరచిపోకుండా జగనన్నకు 175 స్థానాలకు 175 స్థానాలు గెలిపించి ఆయనను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే అర్హులైన ప్రతి పేదవాడికి, కులాలకు, మతాలకు, రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాల లబ్ది పొందడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు మంగవరపు లక్ష్మీదేవి, జిల్లా వైసీపీ యువజన సంఘం అధ్యక్షుడు గుండం నాగేశ్వరరెడ్డి, జిల్లెల్ల శివరామిరెడ్డి, జిల్లెల్ల శంకర్‌రెడ్డి, వెంకటరెడ్డి, బాలతిమ్మయ్య, బాలవెంకటరెడ్డి, భాస్కర్‌రెడ్డి, అవ్వ పుల్లారెడ్డి, సుబ్బారెడ్డి, అల్లె వెంకటసుబ్బారెడ్డి, ఆకుల రసూల్, నాగిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, కె. సుబ్బారెడ్డి, యు. రమణారెడ్డి, బి. మధుసూదన్‌రెడ్డి, అల్లె బాలిరెడ్డి, నందివర్గం శేఖర్‌రెడ్డి, నారాయణ, గనాల నాగమ్మ, సువర్ణ, అవ్వ సుభాషిణి, తలారి సుబ్బ రామయ్య, సుబ్బరాయుడు, షేక్ మహబూబ్ సుభాన్, బాల వెంకటేశ్వర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

## డిజిటల్ క్లాస్‌లను ప్రారంభించిన ఎమ్మెల్యే



**బనగానపల్లె, జూలై7, ప్రభాతవార్త:** బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి శుక్రవారం మండలంలోని ఇల్లూరు కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిజిటల్ క్లాస్‌లను లాంఛనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మరియు ఆయన సోదరుడు, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలకు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. తరగతి గదులను, డిజిటల్ బోర్డులను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన విద్యా విధానానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని తెలిపారు. నాడు-నేడుతో పాఠశాలల రూపురేఖలు మారిపోయాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం, పేద విద్యార్థులకు కార్పొరేట్‌స్థాయి విద్యా, అవసరమైన తరగతి గదులు, మౌలిక సదుపాయాల కల్పనకు కోట్లాది రూపాయలు ఖర్చుచేసినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే భారీఎత్తున పదోన్నతుల కార్యక్రమాన్ని కూడా చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. అదే విధంగా అమ్మఒడి కార్యక్రమం, విద్యాకానుక వంటి వాటిని పేర్కొంటూ వీటి వల్ల పేద కుటుంబాలకు ఎంతో ప్రయోజనం పొందినట్లు తెలిపారు. డ్రాపౌట్ విద్యార్థులను పాఠశాలలో ఉపాధ్యాయులు మళ్లీ వందశాతం చేర్పించేందుకు కృషి చేయాలన్నారు. డిజిటల్ విద్యాబోధనతో ఉపాధ్యాయులు బోధనలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని ఆకాంక్షించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు ప్రభుత్వ అభివృద్ధి పనులు గుర్తించి ఎక్కువ స్థానాల్లో వైసీపీని గెలిపించి మళ్లీ వైసీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సోదరులను పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన రెడ్డి, నంద్యాల జిల్లా వైసీపీ యువజన సంఘం అధ్యక్షుడు గుండం నాగేశ్వరరెడ్డి, కొత్తపేట సర్పంచ్ రమణ, వైసీపీ నేతలు కె. సుబ్బారెడ్డి, రాఘవరెడ్డి, లక్ష్మిరెడ్డి, చాంద్‌బాషా, లక్ష్మయ్య, సురేంద్రబాబు, వెంకటసుబ్బారెడ్డి, డివి సుబ్బారెడ్డి, సుధాకర్, మునిస్వామి, చోట ఉసేన్, విద్యా కమిటీ చైర్మన్ సుబ్బరత్నమ్మ, ప్రధానోపాధ్యాయుడు సోమశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రీసర్వేకి సంబంధించి అపోహలు పెట్టుకోవద్దు

- సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్



**ఆదోని రూరల్, జూలై 7, ప్రభాతవార్త**

జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూరక్ష పథకం ప్రజలకు వరంలాంటిదని ప్రజలు రీసర్వేకి సంబంధించి ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బసాపురం గ్రామంలో గ్రామ సభ నిర్వహించి ప్రజలకు వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ మాట్లాడుతూ గత 100సం॥ల నుండి ఎప్పుడు జరగని రీసర్వే పనులు వైసిపి ప్రభుత్వంలో జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూరక్ష పథకం ద్వారా రైతులందరికి భూ హక్కు మరియు భూ రక్ష కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిని ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ రమణ, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది తదితరులున్నారు.

## సంతమార్కెట్‌ను తలపిస్తున్న బస్టాండ్..

- ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు..

**కోసిగి, జూలై 7, ప్రభాతవార్త**

బస్సులను నిలిపేందుకు ఏర్పాటు చేసిన బస్టాండ్‌లో వ్యాపారాలు చేస్తుండడంతో అది కాస్త సంతమార్కెట్‌ను తలపిస్తోంది.. కోసిగిలో ఉన్న బస్టాండ్‌లో నల్లనేరేడు పండ్లు అమ్ముకునే వ్యాపారులతో ప్రతిరోజు ఉదయం కిక్కిరిసి పోతోంది.. దీంతో బస్సులు బస్టాండ్‌లోకి వచ్చేందుకు అవకాశమే లేకుండా పోతోంది.. ముఖ్యంగా బస్టాండ్ నందు వ్యాపారం కోసం వచ్చిన ద్విచక్ర వాహనాలతో నిండిపోవడం జరుగుతోంది.. బస్సులు లోపలికి వచ్చేందుకు వాహనాలను అడ్డంగా ఉంచుతుండడంతో అటు ప్రయాణికులు ఇటు బస్సులు నిలిపేందుకు చోటు లేకుండా పోతోంది.. ఒకవేళ బస్సు హారన్ కొడితే వాహనాలని తీయకపోవడమే కాకుండా బస్సు డ్రైవర్‌పైనే చిందులు తొక్కుతున్నారు.. బస్టాండ్‌లో కూర్చోడానికి కూడా ప్రయాణికులకు అవకాశమే లేకుండా పోతోంది.. ఇదేమిటని ప్రశ్నిస్తే ప్రయాణికులపైకి దూసుకుపోతున్నారు.. గతంలో ఓసారి నల్లనేరేడు పళ్లను తొక్కి ఒక వృద్ధుడు కిందపడడంతో కాళ్ల విరిగిపోయియి.. ఉదయం 6.30 గంటల నుండి 8.30 గంటల వరకు బస్టాండ్ అంతా ఈ వ్యాపారులతోనే కిక్కిరిసి ఉంటుంది.. వ్యాపారం చేసుకున్న తరువాత బస్టాండ్ అంతా అపరిశుభ్రంగా నెలకుంటుంది.. వాహనాలు బస్టాండ్‌లో నిలిచి ఉండడంతో కొన్ని కర్ణాటక బస్సులు బస్టాండ్ బయటనే నిలుస్తు అలాగే వెళ్తుండడంతో ప్రయాణికులకు బస్సులు మిస్ అవుతున్నాయి.. దీంతో గంటల తరబడి వేరే బస్సుల కోసం వేచి ఉండాల్సి వస్తుందని ప్రయాణికులు వాపోతున్నారు.. ఇక కూర్చోడానికి వీలులేకుండా బస్టాండ్‌ను వ్యాపారులే అక్రమిస్తుండడంలో చేసేది లేక ప్రయాణికులు పలు ఇబ్బందులు పడుతున్నారు.. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి బస్టాండ్‌ను సంతమార్కెట్ చేస్తున్న వారిని నివారించి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు..



## అంగన్‌వాడీ కేంద్రాలను, ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన ఫుడ్‌కమిషన్ చైర్మన్

**బేతంచెర్ల, జూలై7, ప్రభాతవార్త:** రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ జయప్రతాప్‌రెడ్డి మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలను, ప్రభుత్వ పాఠశాలలను, చౌకదుకాణాలను శుక్రవారం తనిఖీ చేశారు. మండల పరిధిలోని సిమెంట్‌నగర్ నందు అంగన్‌వాడీ కేంద్రాని, బేతంచెర్లలోని మహాత్మా జ్యోతిరావుఫూలే బాలుర గురుకుల పాఠశాలను, అంగన్‌వాడీ కేంద్రం-7ను, చౌకదుకాణాలను, ఎండీయు వాహనాలను తనిఖీ చేయడం జరిగింది. ప్రభుత్వం ఎలాంటి ఆహార కొరత లేకుండా నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించేందుకు సరఫరా చేస్తున్నా వాటిలో అవకతవకలు జరగకుండా పరిశీలించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం సరఫరా చేసే ఆహార సామాగ్రిలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకున్నా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. పాఠశాలలో విద్యార్థులకు తయారుచేసిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి స్వయనా ఆయననే విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఆయనతోపాటు ఎంఈవో సోమశేఖర్, తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి, విద్యాశాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

## జిల్లాలో3.72లక్షల మందికి చర్మవ్యాధి పరీక్షలు

- చర్మవ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**గోనెగండ్ల జూలై 7 ప్రభాతవార్త**

ప్రజలు చర్మవ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లాలో ఇప్పటివరకు 3లక్షల 72వేల 200మందికి చర్మ పరీక్షలు నిర్వహించినట్లు స్టేట్ లెప్రసి జాయింట్ డైరెక్టర్ కామేశ్వరప్రసాద్ తెలిపారు. శుక్రవారం గోనెగండ్ల ప్రభుత్వ ఆసుపత్రికి ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16వతేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఆశావర్కర్లు, వైద్యఆరోగ్యసిబ్బంది ఇంటింటికి వెళ్లి సర్వేలు జరుపుతున్నారని చర్మవ్యాధి, కుష్టు , టీబీ, తెల్లమచ్చులు, మలేరియా వంటి వ్యాధులు ఉన్నాయా అని సర్వేలు జరుపుతున్నారని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 3,72,200 మందికి సర్వేలు జరిపితే 6800 మందిని అనుమానితులుగా గుర్తించామన్నారు. గోనెగండ్ల మండలంలో 46,722 మందిని ఇప్పటి వరకు సర్వేలు చేస్తే అందులో 92 మందిని అనుమానితులుగా గుర్తించామన్నారు. అందులో కూడా పరీక్షలు జరిపి వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఒక ఏడాది పాటు ఉచితంగా మందులు అందజేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీబీ, లెప్రసి ఏయిడ్స్ అధికారి డాక్టర్ భాస్కర్, డిప్యూటి హెల్త్ ఎడ్యూకేషన్ అధికారి దేవప్రసాద్, డీపీఎంఓ చంద్రయ్యశెట్టి, లెప్రసి నోడల్ ఆఫీసర్ పరమేశప్ప, స్థానిక వైద్యులు రవళి, రజిని, సిబ్బంది పాల్గొన్నారు.

## భూపంపిణీలో అసైన్డ్‌మెంట్ కమిటీ అవకతవకలు..!?

**పత్తికొండ, జూలై7, ప్రభాతవార్త:**

పత్తికొండ రెవెన్యూ డివిజన్ పరిధిలో అసైన్డ్‌మెంట్ కమిటీ తూతూ మంత్రంగా ప్రతి పేద కుటుంబానికి రెండెకరాల భూమి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా కార్యక్రమం చేపడితే రాజకీయాలతో నిమిత్తం లేకుండా సాగు చేసుకుంటున్న, సాగులో ఉన్నా పేదలందరికి అసైన్డ్‌మెంట్ కమిటీలో చేర్చాలన్నారు. పత్తికొండ రెవెన్యూ డివిజన్ పరిధిలో వివిధ గ్రామాల్లో, వివిధ మండలల్లో ప్రభుత్వ బంజరు భూములను సాగు చేసుకుంటున్న, అనుభవంలో ఉన్న వారికి ఈ కమిటీ ద్వారా భూపంపిణీ చేసేదిపోయి అధికారులు, రాజకీయ నాయకుల ప్రభావంతో గత నాలుగు సంవత్సరాల నుండి నేటికి అసైన్డ్‌మెంట్ కమిటీలో జరపలేదు. ప్రతి తహసీల్దార్ కార్యాలయంలో వాళ్లకు అనుకూలంగా ఉన్నవారికి ఎవరికి చేతులు తడిపితే వారికి భూములు కేటాయించినట్లు నిజమైన బడుగు, బలహీన వర్గాలకు చెందిన సాగులో ఉన్నవారికి భూమిని నమ్ముకుని సాగు చేసుకుంటున్నవారికి పట్టాలు ఇవ్వకుండా రాజకీయ నాయకులు చెప్పిన వారికే వీఆర్వోల ద్వారా ప్రతి గ్రామంలో కొంత మంది పేదల భూమిని సాగు చేసుకుంటున్న వివరాలు సేకరించకుండా ఎవరితో డీల్ కుదిరితే వాళ్లకు పేర్లు ప్రపోజల్ పంపించామని డివిజన్ కేంద్రంలో చర్చించుకోవడం జరుగుతుంది. పత్తికొండ డివిజన్ కేంద్రంలో క్రిష్ణగిరి మండలంలో దాదాపు 200ఎకరాలు, మద్దికెర మండలంలో దాదాపు 100ఎకరాలు, తుగ్గలి మండలం దాదాపుగా 100ఎకరాలకు పైగా, దేవనకొండ మండలంలో దాదాపుగా 400ఎకరాలకు పైగా, చిప్పగిరి మండలం 100ఎకరాలు, ఆలూరు 20ఎకరాలు హలహర్వి 100ఎకరాలు, పత్తికొండ 100ఎకరాలు, ఆస్పరి 150ఎకరాలు దాదాపుగా ఉన్నట్లు నిజమైన పేదలకు అసైన్డ్‌మెంట్ కమిటీలో చేర్చకుండా పట్టాల పంపిణీలో అధికార పార్టీ వారు ఎవరికి చెబితే వారికి ప్రపోజల్ అయినట్లు పత్తికొండ రెవెన్యూ డివిజన్ పరిధిలో చర్చించుకోవడం జరుగుతుంది. ఈ కమిటీని రద్దుచేసి కొత్త నివేదికలు తీసుకోవాలని ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## మనిషికి ధ్యానం ఎంతో అవసరం

- మద్దూరు గ్రామంలో తిరుమలతిరుపతి దేవస్థానం ఆధ్యాత్మిక కార్యక్రమాలు

**పాములపాడు రూరల్, జూలై7, ప్రభాతవార్త :**

నిత్యజీవితంలో ప్రతిమనిషికి ధ్యానం ఎంతో అవసరమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూధర్మప్రచారపరిషత్తు జిల్లా కార్యనిర్వాహకులు మల్లు వెంకటరెడ్డి అన్నారు. మండల పరిధిలోని మద్దూరు గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూధర్మప్రచారపరిషత్తు శాక వారు గత నాలుగు రోజుల నుంచి పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. భక్తాదులకు ధర్మప్రచారకులు ఆమంచి వెంకటేశ్వరశర్మ శ్రీమద్రామాయణం చదివి వినిపించారు. కార్యక్రమంలో గ్రామపురోహితులు సదానందశర్మ, గ్రామపెద్దలు తిమ్మారెడ్డి, రవీంద్రారెడ్డి, కాశిరెడ్డిస్వామి ఆశ్రమవ్యవస్థాపకులు కేతావత్ హనుమానాయక్, రామాకోటి తదితరులు పాల్గొన్నారు.

## పట్టుకునేది మీరే వదిలేది మీరే

- యథేచ్ఛగా బిల్లులులేని ఎరువులు, పురుగు మందుల అమ్మకాలు
- తనిఖీలు నిర్వహించినా చర్యలు శూన్యం

**చాగలమర్రి, జూలై7, ప్రభాతవార్త:**

మే చివరి మాసంలో రైతులు దుక్కులు దున్ని విత్తనాలు వేసేందుకు పొలాలను సిద్ధం చేసుకుని రైతుల వద్ద ఉన్నా కాస్తో కూస్తో ఉన్నా అభరణాలను కూడా తాకట్టుపెట్టి కుటుంబమంతా ఆరుగాలం కష్టించి పనిచేసుకుని వ్యవసాయం సాగు చేసుకుందామనే ఉద్దేశ్యంతో రైతులు ఎన్నో ఆశలతో పొలాల్లో విత్తేందుకు సిద్దమవుతున్నారు. కాని ఎరువులు, పురుగు మందుల దుకాణాదారులు రైతులకు బిల్లులులేకుండా అంటగట్టి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న వైనం నెలకొంది. ఇందులో భాగంగా పురుగు మందులు విక్రయాలు జరిపే షాపు యజమానులు సక్రమంగా వ్యాపారం నీతినిబద్ధతో వ్యాపారం చేస్తే లాభాలు అర్జించలేమనే ఉద్దేశ్యంతో ఎలాగైనా సంపాదనే ధ్యేయంగా పెట్టుకుని అనతికాలంలోనే అందలం ఎక్కేందుకు అక్రమంగానే సక్రమమైన వ్యాపారం ఎంచుకుని అనతికాలంలోనే అందలం ఎక్కుతున్న సంఘటనలు మండలంలో కోకొల్లలుగా ఉన్నాయి. ఇందుకు ఉదాహరణ చాగలమర్రి మండలంలో నెలకొన్న ఎరువులు, పురుగు మందుల విక్రయాలు జరిపే కొందరు ఎలాంటి బిల్లులు లేకుండా లక్షల కొద్ది విలువచేసే ఎరువులు, పురుగు మందులను కొనుగోలుచేసి జోరుగా క్రయవిక్రయాలు జరిపి అధికారుల అండతో అందలమెక్కిన సంఘటనలు మండలంలో చోటు చేసుకున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. రైతు దేశానికి వెన్నుముక, రారాజు వంటి సూక్తులు మాటల వరకే పరిమితమై ఉన్నాయి తప్ప చేతల్లో ఏమాత్రంలేవని పలువురు విమర్శిస్తున్నారు. రైతులకు విత్తనాలు, ఎరువులను, పురుగు మందులను నాణ్యమైనవిగా, నాసిరకం లేకుండా రైతులకు పంపిణీ చేయాలని రైతు కొన్న ప్రతి వస్తువుకు బిల్లు ఇవ్వాలని ప్రభుత్వం నిత్యం ఘోశిస్తున్నా మండల దుకాణాదారులు ఏమాత్రం పట్టించుకోకుండా యథేచ్ఛగా నాసిరకం ఎరువుల, పురుగుల మందుల జీరో వ్యాపారాన్ని ఎంచుకుని కొనుగోలు జరిపి ఇక్కడ రైతులకు అంటగట్టి సొమ్ము చేసుకుంటున్నారు. గతంలో ప్రభుత్వం నిషేధించిన గడ్డి మందు, తదితర మందులను ఉపయోగించిన రైతులకు పంటలు ఎండిపోయిన సంఘటనలు పలు గ్రామాల్లో చోటు చేసుకున్నాయి. వ్యవసాయాధికారు మాత్రం నామమాత్రంగా తనిఖీలు నిర్వహించి సీజ్ చేసినప్పటికి తిరిగి వాటిని అమ్ముకునేందుకు అనుమతులు ఇస్తున్నారు తప్ప చర్యలు తీసుకోవడంలేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. చాగలమర్రి మండలంలో వ్యవసాయాధికారులు తనిఖీలు చేసేందుకు వచ్చినా కూడా వారికి తమ రాజకీయ పలుకుబడి లేదో ఇంకో విధంగానో వారిని సంతోషపరుచుకుని నాసిరకంతోపాటు బిల్లులులేని ఎరువులు, పురుగు మందులు, విత్తనాలను యథేచ్ఛగా అమ్మకాలు జరుపుతున్నారని పలు విమర్శలు ఉన్నాయి. మండలంలో రెండు ఎరువుల దుకాణాలు పలుమార్లు దాడులు జరిపి బిల్లులులేని నిల్వలు తాత్కాలికంగా నిలిపివేసినా ఒకట్రెండు రోజుల్లో అమ్మకాలకు అనుమతులు ఇవ్వడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. అధికారులు తనిఖీలు చేస్తే తాము వారిని తృప్తి పరుచుకోగలమనే ధీమాతో యజమానులు జీరో వ్యాపారాన్ని యథేచ్ఛగా నిర్వహిస్తున్నారు. పలు దుకాణాల పై దాడులు నిర్వహించి బిల్లులులేని స్టాక్‌ను పట్టుకుని సీజ్ చేసినా వారి మీద కఠినమైన చర్యలుగాని, దుకాణాలను సీజ్ చేయడంకాని ఎక్కడా జరగలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విజిలెన్స్ అధికారులతో దాడులు నిర్వహింపజేసి రైతులకు నాణ్యమైన పురుగు, ఎరువుల మందులు, విత్తనాలు అందేలా చర్యలు చేపట్టాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## పాఠశాల యాజమాన్యం అదరహో..

- ఘనంగా విద్యార్థి బర్త్ డే వేడుకలు నిర్వహించిన యాజమాన్యం

**గడివేముల, జూలై07, ప్రభాతవార్త ;** గడివేములలోని స్థానిక రవీంద్ర భారతి పాఠశాలలో పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో శుక్రవారం పాఠవాల విద్యార్థి జస్విన్ బర్త్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థి చేత విద్యార్థినీ, విద్యార్థుల కోలాహలం నడుమ కేకు కట్ చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం వారు మాట్లాడుతూఈ ఈ సంవత్సరం నుంచే రవీంద్రభారతి ఉన్నత పాఠశాలను నిర్వహిస్తున్నామని, పిల్లల భవిష్యత్ దృష్టిలో ఉంచుకుని వారిని ఉన్నతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నామని, పిల్లలకి మంచి విద్యాబుద్ధులు నేర్పించాలనే ఉద్దేశ్యంతో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటూ పనిచేస్తున్నామని, పిల్లల్లో మరింత ఉత్తేజాన్ని నింపడానికి ఇలాంటి వేడుకలు మరెన్నో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిద్ధార్థరాజ్, రాఘవేంద్ర, వంశీకృష్ణ, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెను పాటించండి

**చాగలమర్రి, జూలై7, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించే ఏజెన్సీ వారు మెనూను తప్పకుండా పాటించాలని ఎంఈవో న్యాంతుల్లా కోరారు. శుక్రవారం మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో ఎస్పీజీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన తనిఖీ చేసి భోజనాన్ని రుచి చూశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెనూ పాటించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ప్రియదర్శిని, సీఆర్పీ అమీర్‌ఖాన్ తదితరులు ఉన్నారు.

## ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే వరకు పోరాడుతాం

**హొళగుంద, జూలై 7, ప్రభాతవార్త :** ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే వరకు పోరాడుతామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పక్కీరప్ప మాదిగ అన్నారు. శుక్రవారం ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని హెబ్బటం గ్రామం నందు జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌సి వర్గీకరణ కోసం 28సం॥లుగా సుదీర్ఘ పోరాటం చేసిన మహానేత మందాకృష్ణ మాదిగ అని ఆయన నాయకత్వంలో పనిచేయడం మా దృష్టమన్నారు. ఎస్‌సి వర్గీకరణ కోసం విద్యార్థులు ముందుకు రావాలని వర్గీకరణ పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బజారప్ప, ఉలిగప్ప, లక్ష్మన్న, రాముడు, హనుమంతు, విద్యాకమిటీ వైస్ చైర్మన్ జయప్ప, హుసేని, వాలంటరీ భీమప్ప, ఎంఎస్‌పి నాయకులు చిన్న ఉలిగప్ప, బుద్దిరప్ప, వంకాయల ఉసేనప్ప, సాలప్ప, కాదరప్ప, నరసప్ప, తాయప్ప, షేక్ పాల్గొన్నారు.

## డ్రైనేజీ కాలువల నిర్మాణాలు చేపట్టాలి

**దేవనకొండ, జూలై 7, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన దేవనకొండ గ్రామంలోని బిసి కాలనీ, పాత సినిమా టాకీస్ కాలనీలో డ్రైనేజీ కాలువలు లేక ఆయా కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం జిల్లా నాయకులు వీరశేఖర్, మండల నాయకులు అశోక్, యూసుఫ్ భాషలు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక గ్రామ సచివాలయ అధికారులకు వినతిపత్రం ద్వారా సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో మురుగునీరు, వర్షపునీరు రోడ్డుపై ప్రవహిస్తుండడంతో ప్రజలు రోడ్లపై నడవలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. బస్టాండ్ సమీపంలోని బిసి కాలనీ, ఎస్‌సి కాలనీలో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతన్నలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పందికోన రిజర్వాయర్ నుండి హంద్రీ కాలువలకు నీటిని వదలాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగేష్, బజారి, నాగేంద్ర, నర్సోజి, రంగస్వామి, బండ్లయ్య తదితరులున్నారు.

## ముల్లార్ పీర్ల చావిడి అభివృద్ధికై రూ.30 వేలు విరాళం

**కౌతాళం, జూలై07, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన కౌతాళంలో వెలిసిన ముల్లార్ పీర్లచావిడి అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి సహకారంతో మండల నాయకులు దేశాయ్ ప్రహ్లాద్ ఆచారి రూ. 30 వేలు విరాళం అందజేశారు. ఈ మేరకు శుక్రవారం పీర్లచావిడి సభ్యులైన రాజమహ్మద్, వశీద్, ముల్లర్‌బాషాలకు అందజేశారు. వైసీపీ మండల కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాద ఆచారి మాట్లాడుతూ ఎమ్మెల్యే సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాల్‌దినకర్, వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, మాజీ ఎంపీటీసీ చౌదరిబసవ, ఉప సర్పంచ్ సక్కరి తిక్కయ్య, వడ్డే రామన్న, మాజీ సర్పంచ్ అవతారం, సమ్మద్ పాల్గొన్నారు.

## ఉపాధిహామీ సిబ్బందికి సమావేశం

**కౌతాళం, జూలై07, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన కౌతాళంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ భవనంలో శుక్రవారం మధ్యాహ్నం ఉపాధిహామీ సిబ్బందితో ఎంపీడీఓ సుబ్బరాజు సమావేశమయ్యారు. టెక్నికల్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్లతో చర్చించారు. ఉపాధిహామీ పథకం కింద అర్త్ వర్క్ స్టేజ్‌లో ఉన్న ఎసడబ్ల్యూపీసీ షెడ్స్ నిర్మాణాలు, వాటి పురోగతి, ఆధార్ అథెంటికేషన్, హార్టికల్చర్ కార్యక్రమాలు లేబర్ రిపోర్టింగ్‌లో ఎస్సీ, ఎస్టీ మరియు వికలంగులకు పని కల్పించుట, తదితర అంశాలపై చర్చించారు. ఇచ్చిన లక్ష్యాలను సిబ్బంది పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కార్యక్రమ అధికారి జుబీర్అహ్మద్, టెక్నికల్ అసిస్టెంట్లు నిర్మల, ప్రభాకర్, గోవర్ధన్‌రెడ్డి, సుధాకర్, తిరుమలేష్, కంప్యూటర్ ఆపరేటర్లు విజయశేఖర్, తిప్పన్న, అనంతపద్మనాభరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 26న చేపట్టే పాదయాత్రను జయప్రదం చేయండి

**కౌతాళం, జూలై07, ప్రభాతవార్త ;** ఈనెల 26వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరిగే పాదయాత్రలను జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె. వెంకటేశులు, సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు కె. మల్లయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం మండలకేంద్రమైన కౌతాళంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశాన్ని మేలిగిరి ఈరన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ప్రతి సంవత్సరం అతివృష్టి-అనావృష్టి, కరువు కాకాలకు గురి అవుతూ ప్రతి సంవత్సరం రైతులు ఆత్మహత్యలు, వలసలు నివారించడానికి మేలిగనూరు దగ్గర వరద కాలువ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ వరద కాలువ ఏర్పడితే మండలం సస్యశ్యామలమై అభివృద్ధి జరుగుతుందన్నారు. గతంలో మేలిగనూరు నుంచి కర్నూలు వరకు పాదయాత్ర చేసినా అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం స్పందించలేదన్నారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం అయినా స్పందించి వరద కాలువ కోసం కృషి చేయాలన్నారు. ఈనెల 26వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఆదోని నుంచి కర్నూలు వరకు చేపట్టే పాదయాత్రను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కన్వీనర్ మేలిగిరి ఈరన్న, వెంకటేశులు, రామలింగ, మారయ్య, హనుమంతు, బసవ, ఖాదర్‌బి, రామాంజనేయులు, వన్నూరు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మగుండంలో బలగం డైరెక్టర్ వేణు పూజలు

**వెల్దుర్తి, జూలై7, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణ సమీపంలో వెలసిన శైవక్షేత్రమైన బ్రహ్మగుండాన్ని శుక్రవారం బలగం సినిమా డైరెక్టర్ వేణు, రచయితలు పెద్దింటి అశోక్‌కుమార్, నాగరాజులు దర్శించుకున్నారు. వీరిని హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి. యం. హరిసింహానాయుడు సాదరంగా ఆహ్వానించారు. ఆలయంలో కామేశ్వరిదేవిసహిత బ్రహ్మేశ్వరస్వామికి, అమ్మవారికి బలగం సినిమా టీమ్ సభ్యులు ప్రత్యేకపూజలు చేశారు. స్వామి, అమ్మవార్లకు అభిషేకాలు జరిపించారు. అర్చకులు వీరికి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా వీరిని హరిసింహానాయుడు శాలువతో సత్కరించారు. ముందుగా వీరంతా చిన్నటకూరు వద్ద గల పాండురంగస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి, పీఠాధిపతి ఎల్లప్పస్వామి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు హరిసింహానాయుడు, సింగర్ సురేష్‌నాయుడు, కమిటీ సభ్యులు వైద్యం రామానాయుడు, ఈబూదిబాలు, అంజిశెట్టి, లక్ష్మీనారాయణ, దేవసింహానాయుడు, అఖిల్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం

**కోవెలకుంట్ల, జూలై 7, ప్రభాతవార్తః** సేవే పరమావదిగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి పేదప్రజల పక్షాన నిలిచి అందరికి అందుబాటులో ఉంటు అన్ని సమస్యలు పరిష్కరిస్తున్న తెలుగు యువత నాయకులు కాట్రెడ్డి మల్లిఖార్జున రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కోవెలకుంట్లలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రక్తదానం మరోకరికి ప్రాణదానంగా ఉంటుందని ఎందరి జీవితాల్లో ప్రాణాల నుంచి కాపాడుతువచ్చిన ఈరక్తదానశిబిరాన్ని ప్రజలు విజయవంతం చేశారు. పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో రక్తదాన శిబిరంలో పాల్గొన్న వ్యక్తులందరు ఉచితంగా రక్తదానం చేశారు. సుమారుగా నూరుమందికి పైగా కాట్రెడ్డి మల్లిఖార్జునరెడ్డి పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేశారు. వీరికి పండ్లు ఫలాలు అందజేశారు.

## డిజిటల్ విద్యావిధానం ప్రపంచస్థాయిలో మన విద్యార్థులు పోటీపడాలి

**నంద్యాల విద్య, జూలై 7, ప్రభాతవార్తః**

జిల్లాలో ఉపాధ్యాయులకు డిజిటల్ ఇంటరాక్టివ్ ఫ్లాట్ పాన్యల్ ట్రైనింగ్ సెంటర్‌లో ఉపాధ్యాయులకు డిజిటల్ విద్యావిధానంలో శిక్షణ కార్యక్రమాలు నోడల్ అధికారి రహిమాన్ పేర్కొన్నారు. ఈనెల 14వ వరకు ఈశిక్షణా కార్యక్రమాలు ఎస్‌వీఆర్ ఇంజనీరింగ్ కళాశాల, శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలు బ్యాచ్‌ల వారిగా శిక్షణ తరగతులు ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయుల శిక్షణతీరును పరిశీలించారు. జిల్లా విద్యాశాఖాధికారి సుధాకర్‌రెడ్డి అధ్వర్యంలో జిల్లాలో ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా రహిమాన్‌మాట్లాడుతూ డిజిటల్ విద్యావిధానంలో భాగంగా ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులకు ఐయూపిలో యాప్‌ను ఇన్‌స్టాల్ చేస్తున్నారు. ఇందుకొరకు ఉపాధ్యాయులందరికి శిక్షణ అవసరమన్నారు. డిజిటల్ విద్యావిధానంలో భాగంగా గ్లోబల్‌స్థాయిలో పోటీపడేవిధంగా పాఠ్య ప్రణాళికకు టెక్నాలజిని జోడించి ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ ద్వారా బోధన చేస్తే అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యపై కోట్ల రూపాయలు ఖర్చుచేసి పేద విద్యార్థులకు మరింతగా అభ్యసస్థాయిని పెంచి వారిని పోటీ రంగంలో నిలిచే విధంగా విద్యావిధానంలో వస్తున్న మార్పులు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బైజోస్ జిల్లా నోడల్ అధికారి సుధాకర్, కోర్సు డైరెక్టరు కిరణ్‌కుమార్‌రెడ్డి, లైనింగ్ కో-ఆర్డినేటర్ సుందర్‌రావు, గిరిబోయిన నాగేంద్రకుమార్, భాస్కర్‌రెడ్డి, కిరణ్, సుమయన్, జగదీష్, ఆర్పీలు సులేమాన్, అరుణ్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేదప్రజల ఆపద్బాంధవుడు సిఎం జగన్

:- వైసిపి యువజన విభాగం యూత్ ప్రెసిడెంట్ వెంకటయ్య



**తుగ్గలి, జూలై 7, ప్రభాతవార్త :** రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి సమ ప్రాధాన్యత కల్పిస్తూ రాష్ట్రప్రజలకు ఆపద్బాంధవుడిగా..ఆత్మబంధువుగా నిలుస్తున్న నాయకుడు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అని వైసిపి యువజన విభాగం యూత్ ప్రెసిడెంట్ వెంకటయ్య అన్నారు. ఈ సందర్బంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ అన్ని వర్గాలకు కుల, మతాలకు అతీతంగా అండగా ఉండేందుకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రజల కోసం సిఎం జగనన్న నిరంతరం పరితపిస్తూ పని చేస్తున్నారన్నారు. దేశంలోనే నిరుపేద కుటుంబాలకు వాలంటరీ వ్యవస్థ ద్వారా అర్హతే ప్రమాణికంగా వాలంటరీ వ్యవస్థ ద్వారా అర్హులను గుర్తించి వారి గడపకే సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇలాంటి సంక్షేమ పథకాలను అందించలేదన్నారు. అలాగే జగనన్న సురక్ష ద్వారా గడప వద్దకే వాలంటరీలు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 11రకాల సేవలలో ప్రజలకు ఏవేవి అవసరమో వాటిని ఎలాంటి రుసుం తీసుకోకుండ ఉచితంగా అందిస్తున్నారన్నారు. అలాగే చిన్నచిన్న కారణాలతో ఏఏ సంక్షేమ పథకాలు అందలేదో..వాటిని వాలంటరీ ద్వారా గుర్తించి అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇంత మేలు చేసిన సిఎం జగనన్నకు. పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో మరోసారి అండగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.

## తెర్నేకల్‌లో ఉచిత వైద్యశిబిరం

**దేవనకొండ, జూలై 7, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి సందర్బంగా నేడు తెర్నేకల్ గ్రామంలో ప్రజలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు వైసిపి రాష్ట్ర నాయకులు తెర్నేకల్ సురేందర్‌రెడ్డి, సర్పంచ్ అరుణ్‌కుమార్‌లు తెలిపారు. కర్నూలు నుండి మెడికోవర్ ఆసుపత్రి వైద్య బృందం చేత ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ వైద్యశిబిరంలో బిపి, షుగర్, గుండె, ఈసిజి మొదలగు ఆరోగ్య పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. అవసరం అయిన వారికి ఉచిత మందులు ఇస్తారని శ్రీశైలం అసెంబ్లీ అబ్జర్వర్ తెర్నేకల్ సురేంద్రరెడ్డి, సర్పంచ్ మొగతాల్ అరుణ్‌కుమార్, వైసిపి నాయకులు ఈరన్న, రాఘవేంద్ర, పులి నరేష్‌లు తెలిపారు. ఈ ఉచిత వైద్యశిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## పోచిమిరెడ్డి సేవాదళ్ సభ్యులకు అండగా ఉంటాం



**పత్తికొండ, జూలై 7, ప్రభాతవార్త :** పోచిమిరెడ్డి సేవాదళ్ కుటుంబ సభ్యులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని పోచిమిరెడ్డి మురళీధర్‌రెడ్డి అన్నారు. ఇటీవల మరణించిన ఫక్కుమియా దర్గా ముజావర్ బుజ్జి కుటుంబాన్ని శుక్రవారం పోచిమిరెడ్డి పరామర్శించి పోచిమిరెడ్డి సేవాదళ్ కుటుంబ సభ్యుడైన ఫక్కుమియా దర్గా బుజ్జు కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సేవాదళ్ నందు ఆర్థికంగా వెనుకబడిన వారు ఉన్నారని ఇకపై సేవాదళ్ కార్డు కలిగి ఉన్న ప్రతికుటుంబానికి విధివశాత్తు ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబానికి తక్షణమే రూ.5వేలు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. అలాగే ముస్లిం వీధిలో కొలిమి షేక్షావలి రెండ్రోజుల క్రితం యాక్సిడెంట్‌కు గురయ్యాడని తెలుసుకుని ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించి ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ప్రైవేటు దోపిడీ.. నరకం అనుభవిస్తున్న తల్లిదండ్రులు



**ఆదోని రూరల్, జూలై 7, ప్రభాతవార్త :** విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చదివిద్దామనుకుంటే ఉపాధ్యాయుల కొరత ఉండడంతో తమ పిల్లలను ప్రైవేటు దోపిడీ పాఠశాలల్లో చదివించలేక ప్రజలు నిత్యం నరకం అనుభవిస్తున్నారని ఆదోని జిల్లా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నూర్ అహ్మద్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గతంలో ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజులు కట్టడం కోసం అప్పులు చేయాల్సి వచ్చేది..ఇప్పుడు పుస్తకాలు కొనడానికి సైతం అప్పులు చేయాల్సి వస్తుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల కష్టార్జితాన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు దోచుకుంటున్నాయన్నారు. రక్తం తాగే జలగలకంటే కూడా వీరు ఎక్కువగా పీడిస్తున్నారన్నారు. వీరి ఆర్థిక దోపిడీకి పేద, మధ్య తరగతి కుటుంబాలు బెంబేలెత్తిపోతున్నాయన్నారు. ప్రభుత్వాలు, అధికారులు, నాయకులు ఈ అమానుష దోపిడీని అడ్డుకునే ఉద్దేశ్యం కనిపించడం లేదన్నారు. కావున ప్రజలే పాఠశాలల సంఘాలు ఏర్పాటు చేసుకుని అధిక ఫీజులు, పుస్తకాల ధరల దోపిడీని అడ్డుకోవడానికి పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. రాజ్యాంగ బద్దమైన చట్టప్రకారం నడుచుకునే సంఘాలు ఏర్పాటు చేసుకుని తమ భారమైన బతుకులను తేలిక చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## రహదారుల్లో హైమాస్ లైట్స్

డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.జి.సృజన



**కర్నూలు, జులై 07, ప్రభాతవార్త :** రహదారుల్లో ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించిన ప్రాంతాలలో పెండింగ్ లో ఉన్న హైమాస్ లైట్స్ త్వరితగతిన ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టండిశుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎన్ హెచ్ 40, ఎన్ హెచ్ 44 రహదారుల్లో ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించిన ప్రాంతాలలో సోలార్ లైట్స్, సోలార్ బ్లింకర్స్, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేశారని హై మాస్ లైట్లు ఎప్పుడు ఏర్పాటు చేస్తారని రహదారి అధికారులను ప్రశ్నించగా హైమాస్ లైటింగ్ ఏర్పాటుకు అయ్యే ఎస్టిమేషన్ వివరాలను రీజినల్ ఆఫీస్ విజయవాడ వారికి పంపించడం జరిగిందని అక్కడి నుండి అప్రూవల్ రాగానే ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కి తెలిపారు. ఓర్వకల్ అండర్ పాస్ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు ఎంతవరకు వచ్చాయని ఎన్ హెచ్ 40 పిడిని ఆరా తీయగా ఆయన స్పందిస్తూ, ఇందుకు సంబంధించిన ప్రతిపాదనల గురించి చీఫ్ జనరల్ మేనేజర్, రీజినల్ ఆఫీసర్ విజయవాడ వారితో చర్చించడం జరిగిందని, కడప నుండి కర్నూలు జాతీయ రహదారిలో అభివృద్ధి చేయవలసిన ముఖ్యమైన పనులను నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాలో ఉన్న ఏ పథకం ద్వారా చేయవచ్చు అనే వివరాలను కోరుతూ చీఫ్ జనరల్ మేనేజర్, రీజినల్ ఆఫీసర్ విజయవాడ వారికి ప్రతిపాదనలను పంపడం జరుగుతోందని కలెక్టర్ కి వివరించారు. ఎన్ హెచ్ 44 బెంగళూరు నుండి హైదరాబాద్ వెళ్ళే దారిలో రావూరి గార్డెన్స్ సమీపంలో ప్రమాదాలు నివారించడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని కలెక్టర్ ఎన్ హెచ్ 44 హైవే అధికారులకు ఆరా తీశారు ..అందుకు సంబంధిత అధికారులు స్పందిస్తూ డ్రైన్ విస్తరణ పనులు మొదలు పెట్టామని, వైడనింగ్ కి సంబంధించిన ఎస్టిమేషన్లను రీజనల్ ఆఫీస్ కి పంపించామని, అప్రూవల్ రాగానే అందుకు సంబంధించిన పనులు కూడా మొదలు పెడతామని కలెక్టర్ కి వివరించారు. నంద్యాల చెక్పోస్ట్ నుండి సఫా ఇంజినీరింగ్ కాలేజ్ వరకు ఏర్పాటు చేయాల్సిన డివైడర్ పనులు ఎంతవరకు వచ్చాయని కలెక్టర్ ఆర్అండ్ బి ఇంజనీరింగ్ అధికారిని ప్రశ్నించారు. రోడ్ విస్తరణ పనులు పూర్తి చేయగానే, డివైడర్ పనులు మొదలు పెడతామని కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా, ఆర్ అండ్ బి ప్రిన్సిపల్ సెక్రెటరీ దృష్టికి తీసుకొని వెళ్లి రోడ్ విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రవాణా శాఖ డిప్యూటీ కమీషనర్ శ్రీధర్, ఆర్టీసి అధికారులు, నేషనల్ హైవే కర్నూలు, అనంతపురం జిల్లాలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశం నుంచి కిందకు దిగని వరుణుడు...



### - రైతులు, ప్రజల పట్ల కరుణ చూపని వరుణుడు
### - ఆకాశం మేఘావృత్తం.... కానీ వర్షం నిల్....

**గడివేముల, జూలై07, ప్రభాతవార్త ;** మండలవ్యాప్తంగా వర్ష పడాలా వద్దా అన్నట్టుగా... ఆకాశం మాత్రం నల్లని మబ్బులతో మేఘావృత్తమై ఉన్నప్పటికినీ వర్ష జాడ మాత్రం లేదు. వర్షం కోసం రైతాంగం నిరీక్షిస్తోంది. గత నాలుగేళ్లుగా సమయానికి వర్షాలు కురవడంతో మెట్ట పంటల సాగుకు ఇబ్బంది లేకుండా పోయింది. ఈ యేడాది జూన్ నెల ముగిసినా, జూలై నెల వచ్చినప్పటికీ ఇప్పటివరకు భారీ వర్షం కురవలేదు. ఈంతో అప్పుడప్పుడు కురిసిన కాస్త వర్షానికి పత్తి గింజలు పెట్టినా రైతులు మొక్కలు ఎండిపోతుండడంతో ఆందోళన చెందుతున్నారు. కొందరైతే వేసిన పంటలను చెడిపివేసి వర్షాలు కురిస్తే వేరొక పంటను విత్తడానికి సన్నద్ధమవుతున్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు కొనుగోలు చేసి సాగుకు సిద్ధమైన అన్నదాత వరుణుడి కోసం నిరీక్షించాల్సి వస్తోంది. సంవృద్ధిగా వర్షాలు కరిస్తే తప్పా మొలకెత్తిన మొక్కలు ఎదిగే అవకాశం ఉండదని రైతులు వాపోతున్నారు.

### మంత్రాలయం నియోజకవర్గం భవిష్యత్తుకు గ్యారెంటీ

## బస్సు యాత్రలో తెదేపా నాయకులు

**ఆదోని రూరల్, జూలై 7, ప్రభాతవార్త :** మంత్రాలయం నియోజకవర్గం పెద్దకడుబూరు మండలం తారాపురం గ్రామం నందు శుక్రవారం జరిగిన భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సుయాత్రకు ఆదోని నియోజకవర్గం నుండి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్లారు. ఈ బస్సుయాత్రలో తెదేపా జిల్లా అధ్యక్షులు బిటి నాయుడు, తెదేపా జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మంత్రి కెఈ ప్రభాకర్, తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, పత్తికొండ టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబుతో పాటు ఆదోని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మతో పాటు మాజీ జడ్‌పిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన అధికారులు



**మాధవరం(మంత్రాలయం), జూలై 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం, మంత్రాలయం, కల్లుదేవకుంట, చిలకలడోణ. రాంపురం, కాచాపురం గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను ఎలక్షన్ డిటి శశిశేఖర్ శుక్రవారం తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహశిల్దార్ దేవ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పోలింగ్ బూత్‌లను తనిఖీ చేసినట్లు డిటి తెలిపారు. పోలింగ్‌బూత్‌ల పరిస్థితి, వసతుల కల్పన గురించి వివరాలు సేకరించారు. శిథిలావస్థలో ఉన్న పోలింగ్ బూత్‌లను గుర్తించి నివేదిక తయారుచేసి ఉన్నతాధికారులకు పంపుతున న్నట్లు పేర్కొన్నారు. వీరివెంట విఆర్ఓలు భీమన్నగౌడ్, నవ్య, బ్లాండినా, ఖాసిం, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## తలారులను బిఎల్ఓలుగా తొలగిస్తాం




**పత్తికొండ, జూలై 7, ప్రభాతవార్త :** గ్రామాల్లో తలారులుగా విధులు నిర్వహిస్తూ బిఎల్ఓలు ఉన్న వారిని తొలగిస్తామని ఆర్డీఓ మోహన్‌దాస్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో బిఎల్ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఫారం-6ను ఎలా నింపాలి, ఇంటింటిని సర్వే చేసి ఓటర్ల కార్డులో మార్పులు, చేర్పులు ఎలా చేయాలో బిఎల్ఓలకు వివరించినట్లు తెలిపారు. కొత్తగా ఓటరు కార్డుకు నమోదు చేసుకునే వారి నుండి ఎస్ఎస్‌సి, జనన దృవీకరణ పత్రాలు తీసుకుని ఓటరు కార్డుకు దరఖాస్తు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ విష్ణుప్రసాద్, ఎలక్షన్ డిటి, గ్రామ పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ ఉద్యోగులు, విఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ చౌడేశ్వరిదేవికి చీరసారె సమర్పణ కార్యక్రమం



**బనగానపల్లెరూరల్, జూలై7, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవికి దేవాదాయశాఖ అధికారులు భక్తబృందంతో కలిసి చీరసారె సమర్పణ కార్యక్రమాన్ని శుక్రవారం శాస్త్రోక్తంగా మరియు వైభవపేతంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి వివిఎల్‌ఎన్ రామానుజన్ ఆధ్వర్యంలో ఆషాఢ బహుళ చవితిని పురస్కరించుకుని సాంప్రదాయబద్ధంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి ఆలయం వద్ద నుండి ముత్తైదువులు ఉదయం 10.30గంటల సమయంలో చీరసారె తీసుకువెళ్లే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కోలాటాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు, మంగళవాయిద్యాల నడుమ భక్తబృందం అమ్మవారికి చీరసారె కార్యక్రమాన్ని సంబరంగా, ఊరేగింపుగా వెళ్లి శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి చేరుకున్నారు. నందవరం గ్రామం మరియు ఇతర ప్రాంతాలకు చెందిన మహిళలు కూడా అమ్మవారికి వారి కుటుంబాల నుండి తీసుకువచ్చిన చీరసారెలను ఊరేగింపుగా తీసుకువెళ్లి సమర్పించారు. బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి తదితర నేతలు అమ్మవారి చీరసారె కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే కాటసాని సోదరులు మరియు జిల్లా పరిషత్ చైర్మన్‌లకు ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సోదరులు మరియు ఎర్రబోతుల పాపిరెడ్డిలు చెన్నకేశవస్వామి ఆలయం వద్ద నుండి అమ్మవారి ఆలయం వరకు జరిగినా చీరసారె కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులు విశేష పూజలు నిర్వహించి చీరసారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే కాటసాని సోదరులతోపాటు ఎర్రబోతుల పాపిరెడ్డిలు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బనగానపల్లె సీఐ తిమ్మారెడ్డి, నందివర్గం ఎస్ఐ రామాంజనేయరెడ్డిలు, వారి సిబ్బంది తగిన బందోబస్తు కల్పించారు. దేవాదాయశాఖ ప్రత్యేక అధికారి హరిచంద్రారెడ్డి, ఇతర ప్రాంతాలకు చెందిన వేలాది మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవాదాయశాఖ నిత్యాన్నదాన సత్రం, బ్రాహ్మణ, ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రాలు వచ్చిన భక్తులకు అన్నదాన వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ మాజీ చైర్మన్ పిఆర్ వెంకటేశ్వరరెడ్డి, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మంగమాంబ ఆరాధనోత్సవాలు



**ఆలూరు రూరల్, జూలై 7, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కరిడిగుడ్డం గ్రామంలో వెలసిన శ్రీ మహాయోగి మంగమాంబ దేవి ఆరాధనోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. భక్తులు మంగమాంబ దేవికి పూల రథోత్సవ వేడుకలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి గంగిపూజ, కుంకుమార్చన, పంచామృతాభిషేకం, మహామంగళారతి వంటి విశేష పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం అశేష భక్త జనం మధ్యం రథోత్సవం లాగారు. ఈ రథోత్సవంలో టిడిపి రైతు కమిటీ రాష్ట్ర కార్యదర్శి నారాయణ రెడ్డి, సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, ఆలయ నిర్వాహకులు భీమలింగప్ప, రవిరెడ్డి, రంగారెడ్డి, తిమ్మప్ప తదితరులున్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆదోనిలీగల్, జూలై07, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మణికంఠ, రామంజి, నరసింహ ఆధ్వర్యంలో ఇంద్రనగర్ కాలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్‌పీ జిల్లా నాయకులు వీరేష్, ఆదోని నియోజకవర్గ ఇన్‌చార్జి జగన్, టి.ఈరన్న పాల్గొని మాట్లాడారు. దళితుల హక్కుల కోసం 29 సంవత్సరాలుగా పోరాడుతున్న ఉద్యమం ఏదైనా ఉందంటే అది ఎమ్మార్పీఎస్ అని చెప్పారు. అలాగే పార్టీ వ్యవస్థాకులు మందాకృష్ణ మాదిగ జన్మదినాన్ని ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈనెల 15న మందాకృష్ణ ఆధ్వర్యంలో ఆదోనిలోని రీక్రియేషన్ క్లబ్‌లో జరగబోయే సన్నాహక సభకు మాదిగ సోదరులందరూ పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మధుబాబు, చలపతి, మనీ, అర్జున్, మహేంద్ర, చిన్న, చంద్ర, సూరి, రవి, గౌస్, హరిక్రిష్ణ, మహేష్, మల్లికార్జున, బాలు, చంద్ర పాల్గొన్నారు.

## మదిరె గ్రామసమస్యలు పరిష్కరించాలి



**ఆదోని రూరల్, జూలై 7, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మదిరె గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి కె లింగన్న, మండల నాయకులు తిక్కన్నలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని మదిరె గ్రామ సచివాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు తాగునీటిని కొనుక్కొని తాగుతున్నారని వెంటనే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలన్నారు. అలాగే గ్రామంలో దళిత కుటుంబాలకు 141మందికి 2001లో పట్టాలు ఇచ్చారని వారికి నేటికీ స్థలాలు చూపించలేదని వెంటనే స్థలాలు చూపించాలన్నారు. అలాగే రైతులకు పంటల ఇన్సూరెన్స్ అందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్‌సి కాలనీ మాలగేరి మరియు బిసి కాలనీలో సిసిరోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని డిమాండ్ చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శులు శ్రీనివాసులు, లక్ష్మన్న, రెవల్ ఈరన్న, నడిపి మూకన్న, శివప్ప, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లాలో 7 మంది సిఐలను ఇంస్పెక్టర్లు బదలీ

**నంద్యాల, జూలై 7,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల జిల్లాలో పలు సర్కిల్ స్టేషన్‌లో పని చేస్తున్న 7మంది సిఐలను బదలీ చేస్తున్న ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో బాగంగా నంద్యాల విఅర్‌లో ఉన్న మల్లికార్జునగుప్తాను నంద్యాల పిసిఅర్ నంద్యాలకు బదలీ చేశారు. అక్కడ ఉన్న యస్‌ఇస్మాయిల్‌ను విఅర్ నంద్యాలతో పాటు అటాచ్ నంద్యాల ట్రాపిక్‌కు బదలీ చేశారు. అలాగే బేతంచెర్లలో యుపియస్‌లో జి.ప్రీతంరెడ్డిని డియస్‌బి నంద్యాలకు బదలీ చేశారు. డియస్‌బి 2నంద్యాలలో ఉన్న జి.సుగుణకుమారిని డిటిసి నంద్యాల అటాచ్ సిసియస్‌కు బదలీ చేశారు. అలాగే విఅర్ నంద్యాలో ఉన్న కె.జయరాములను డిసిఅర్‌బి నంద్యాలకు, అలాగే డియస్‌బి నంద్యాలో ఉన్న యం.దస్తగిరిబాబును నంద్యాల తాలూక యుపియస్‌కు బదలీ చేశారు. అలాగే అత్మకూరులో ఉన్న అర్‌జి సుబ్రమణ్యమును విఅర్ కర్నూలకు బదలీ చేస్తు ఉత్తర్వులు జారీ చేశారు.

## జిల్లా విద్యాశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ



**గడివేముల, జూలై07, ప్రభాతవార్త ;** గడివేములలో అమలవుతున్న పలు విద్యా సంబంధిత కార్యక్రమాలను జిల్లా విదా ్యశాఖ అధికారి సుధాకర్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎంఈఓ కార్యాలయంలో, జగనన్న విద్యాకానుక పంపిణీ, బయోమెట్రిక్ అథెం టికేషన్, సర్వే స్టేటస్ పరిశీలించారు. అలాగే గడివేము ల-1 సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్లు అరుణ, బాసూ ర్‌బి మరియు వలంటీర్‌లతో జీఈఆర్ సర్వేపై సమీక్షిం చారు. ప్రతి సచివాలయం పరిధిలో వందశతం విద్యార్థు లు నమోదు చేసి ఎల్లో ఈ బ్యాడ్జిని సాధించాలన్నారు. ఆవిధంగా వలంటీర్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు కృషి చేయాలన్నారు. అనంతరం గడివేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశలలో పదో తరగతి విద్యార్థుల స్టడీ అవర్‌ను పరిశీలించారు. విద్యార్థులకు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులందరూ పబ్లిక్ పరీక్షల్లో వందశాతం పాస్ అవ్వాలన్నారు. అనంతరం మోడల్ స్కూల్ విద్యార్థులతో మాట్లాడారు. అందరూ బాగా చదువుకుని తల్లిదండ్రులకు మరియు పాఠవాలకు మంచి గుర్తింపు తీసుకరావావాలని సూచించారు. అనంతరం కేజీబీవీ పాఠశాలలో నాడు-నేడు పనులను పరిశీలించారు. పనులు పూర్తి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. వీరితో పాటు ఇన్‌చార్జి ఎంఈఓ-1 బ్రహ్మంనాయక్, ఎంఈఓ-2 విమల వసుంధరదేవిలు ఉన్ననరు.

## వైసీపీకే ప్రజా మద్దతు - ఎమ్మెల్యే గంగుల



**చాగలమర్రి, జూలై7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైఎస్సాం సీపీకి ప్రజా మద్దతు పూర్తిస్థాయిలో ఉందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుల, మత, ప్రాంత, పార్టీలకు అతీతంగా అరు ్హలైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తు ప్రజాభిమానం చురగొన్నారని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం చాగలమర్రి పట్టణంలోని 4,5 సచివాలయాల పరిధిలోని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేకు వైసీపీ రాష్ట మైనార్టీ కార్యదర్శి షేక్ బాబులాల్, మండల అధ్యక్షులు వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డిలు ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. అలాగే వారి సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. అమ్మఒ డి, ఇంటి పట్టాలు తదితర సమస్యలను పలువురు ఎమ్మె ల్యే దృష్టికి తీసుకురాగా వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. పథకాల పై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి పూర్తిస్థాయిలో ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం, ఉపసర్పంచ్ మహమ్మద్ సోహేల్, మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫి, సింగిల్‌విండో అధ్యక్షులు దస్తగిరి, నాయకులు గణేష్ రెడ్డి, వెంకటరమణ, మనోహార్ రెడ్డి, ఆర్ ఎన్ రమణ, నాగేంద్ర, ఐడియా బాబు, ఇబ్రహీం, షబ్బీర్, ఖాదర్ బాషా, టోపి బాషా, ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫి, ఎంపిడివో మహబూబ్ దౌలా, తహసీల్దార్ విజయ్ కుమార్, ఈవోఆర్డీ సుదర్శన్‌రావు, ఏఈ షాజహాన్, సచివాలయ సిబ్బంది, గృహసారథులు, కన్వీనర్లు, వలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రంలో



## సలహా మండలి సమావేశం

**వెలుగోడు, జూలై 7, ప్రభాతవార్త:** వెలుగోడు 10వ రైతు భరోసా కేంద్రంలో మరియు బోయరేంవుల ఆర్.బి.కె.లో ఏడిఏ ఆంజనేయ అధ్యక్షత న గ్రామస్థాయి వ్యవసాయ సలహామండలి సమావేశం నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ సమావేశానికి సలహా మండలి చైర్మన్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతు రైతులకు సలహాలు సూచనలు చేసి వ్యకితగత రైతు పనిముట్లుల మరియు వ్యవసాయ పరికరాలను సబ్సిడి కింద రైతులకు ఇవ్వాలని కోరారు.. ఉద్యాన వనం పంటలు సాగుచేసే రైతులకు డ్రిప్పు, స్పింగ్ సబ్సిడీ కింద ఇవ్వాలని ఆయన తెలిపారు. ఈ

## వాగు పోరంబోకు స్థల వివాదంపై విచారణకు ఆదేశించిన ఎమ్మెల్యే

**మిడుతూరు, జూలై07, ప్రభాతవార్త ;** మండలంలోని జలకనూరు గ్రామంలో వివాదాస్పద వాగు పోరంబోకు విషయంలో వెంటనే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ఎమ్మెల్యే తోగరు ఆర్థర్ తహసీల్దార్ ప్రకాష్‌బాబును ఆదేశించారు. గత 40 సంవత్సరాలుగా దాయాదులైన మైనార్టీలు వాగు పోరంబోకు స్థలంలో దిబ్బలు, గడ్డివాములు, పశువులు, వాటి పరిరక్షణకై పాకలు ఏర్పాటు చేసుకున్నారు. కాలక్రమేనా తమ సౌకర్యాలకు అనుగుణంగా ఆ స్థలంలో విస్తరించారు. అయితే కొంతకాలంగా దాయాదుల మధ్య అభిప్రాయ బేధాలు మొదలయ్యాయి. ఒకవర్గం పోరంబోకు స్థలంలో హద్దులు ఏర్పాటు చేసుకునే ప్రయత్నం చేయగా, మరో వర్గం అభ్యంతరం వ్యక్తం చేశారు. అయితే ఎవరికీ చెందని పోరంబోకు స్థలం కోసం తలలు పగలగొట్టుకునే స్థాయికి పరిస్థితులు చేరుకున్నాయి. అయితే సీపీఎం బృందం గురువారం వివాదాస్పద పోరంబోకు ప్రాంతాన్ని సందర్శించి బాధితులకు న్యాయం చేయాలంటూ తమ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం శుక్రవారం సీపీఎం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, సీపీఎం నాయకులు పకీర్‌సాహెబ్, ఓబులేష్, వేణుగోపాల్, గోపాలకృష్ణ, రమణయ్యలతో పాటు పోరంబోకు స్థల బాధితులు



జలాలుద్దీన్, షేక్షావలి, ఉస్మాన్‌బాషా, భానుబీబీలు ఎమ్మెల్యేను కలిసి ఈ సమస్యకు కారణమైన రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ సుకుర్‌తోపాటు అతని బంధువులపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. వెంటనే బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తహసీల్దార్‌కు సూచించారు.

## తనికీలతో హడల్ ఎత్తిస్తున్న అహార కమీషన్ చైర్మన్





**నంద్యాల, జూలై 7,ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్ర అహార కమీషన్ చైర్మన్ విజయప్రతాపరెడ్డి నంద్యాల పార్లమెంటు పరిదిలో సుడిగాలి పర్యటన చేస్తున్న అంగన్‌వాడీ, విద్యాసంస్థలు, యంయల్‌సి పాంటు అదికారులను హడాలు ఎత్తి చూస్తున్నారు. గురువారము మహనంది మండలంలో, అలాగే రాత్రి నంద్యాల మండలంలోని ఐలూరు, నంద్యాలలోని పొన్నారు, కాలనీల్లో అలాగే విజయనగరుకాలనీ, క్రాంతి నగరు కాలనీల్లో ఉన్న పలు అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు రేషన్ సరుకులు సరఫరా చేసే వాహనాలను కూడా చెక్ చేసి అందరినీ హడల్ ఎత్తిచారు. శుక్రవారము పాణ్యం మండలంలోని సుగాలిచెట్టలోని కస్తూరిబా పాఠశాల్లో విద్యార్థీలతో మమేకమైన వారికి పాఠాలు బోదించారు. అక్కడే వారికి సరఫరా చేస్తున్న బోజనాలు, కూరలను చెక్ చేశారు. అలాగే ఎపి మాడ్ స్కూలను చైర్మన్ అకస్మికంగా తనికీ చేపట్టారు. అటు తర్వాతచె ంచుకాలనీలోని చైకదుఖానము-6ను తనికీ చేశారు. అలాగే పాణ్య మండలంలోని ఇందిరా నగరులోని అంగన్‌వాడీ సెంటరును చెక్ చేసి వివిదరకాల రికార్డులను చెక్ అనంతరము పాణ్యంమండలంలోని ప్రభుత్వం గిరిజన అశ్రమమును అలాగే ఉన్నత పాఠశాలను అకస్మికంగా తనికీ చేసి అక్కడ విద్యార్థీనీలకు ఏర్పాటు చేసిన పౌష్టికాహారము అంశాలపై మాట్లాడారు. అటు తర్వాత యంయల్‌సి పాంటును చెక్ చేశారు డీలర్లకు అందిస్తున్న తూకాల్లో మోసము జరుగు కుండా చూడాలని చెప్పారు. మీరు ఇక్కడ తప్పు చేస్తే అక్కడ బారము గ్రామల్లో పేదలపై పడతుందని చెప్పారు.

## మంచి చేస్తున్న జగనన్నను బిడ్డలా దీవించండి..

### :-సమస్యలను పరిష్కరించడాని ప్రభుత్వమే మీ ఇంటికి వచ్చింది.. :-ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి..



**జంపాపురం(కోసిగి), జూలై 7, ప్రభాతవార్త :** మంచి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మో హన్‌రెడ్డిని మీ ఇంటి బిడ్డలా దీవించండి అంటూ మంత్రాలయం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి అన్నారు.. శుక్రవారం కోసిగి మండల పరిధిలోని జంపాపురం గ్రామం నందు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డితో కలసి ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎంపీడివో రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన, గ్రామ సర్పంచ్ అహరోన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ పేరుపేరునా పలకరించారు.. స్థానిక సమస్యలను తెలుసుకుంటూ వాటిని పరిష్కరించేందుకు సంబందిత శాఖ అధికారులకు సూచనలు జారీ చేస్తూ ముందుకు సాగారు.. అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడం కోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ప్రవేశ పెట్టారన్నారు.. రాష్ట్రం అప్పుల ఊబీలో ఉన్నా ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజారంజకంగా సీఎం జగన్ పాలన కొనసాగిస్తున్నారన్నారు.. అన్ని వర్గాల అభ్యున్నతి కోసం నవరత్నాల పథకాలను ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేలా సచివాలయ వ్యవస్థను అమలు పరిచి అవినీతికి తావు లేని పాలన అందిస్తున్న వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని దీవించి రానున్న ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు.. ఇక నాల్గోసారి కూడా మీ చలవతో ఎంఎల్ఏను అవుతానని ఆశాభావం వ్యక్తం చేసారు.. గ్రామానికి విచ్చేసిన ఎంఎల్ఏకు గ్రామస్థులు, నాయకులు పూలమాలలు, శాలువాలతో స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లవకుశ ఈరన్న, మండల కన్వీనర్ బెట్టన్నగౌడ్, ఆవుల శ్రీనివాసరెడ్డి, ఇంజనీర్లు వీరేష్, శేఖర్‌బాబు, ఏవో రాజు, ఎపియం సత్యమ్మ, ఎంఈవో-2 నాగేశప్ప, నాయకులు నాడిగేని నాగరాజు, కాంట్రాక్టర్ బసిరెడ్డి, జగదీష్‌స్వామి, మల్లికార్జునగౌడ్, బుల్లి నరసింహులు, ఐరన్‌గల్ సర్పంచ్ రామాంజి, సచివాలయ కన్వీనర్లు, గృహసారదులు, వాలంటర్లు, , సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## 75సంవత్సరాల చరిత్రను తిరగ వ్రాసిన జగనన్న : యంయల్ఎ



**నంద్యాల, జూలై 7, ప్రభాతవార్తప్రతినిధి :** మన దేశమునకు స్వాతంత్రము వచ్చి 75 సంవత్సరాల అయిందని ఇంత వరకు ఏ ముఖ్యమంత్రి చెయ్యని చ్యెబోని సంక్షేమ పథ:కాలను చేసి చూపించి చరిత్రను తిరగ వ్రాసిన ఘనత ఒ క్క జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని నంద్యాల యంయల్ఎ శిల్పారవిచంద్రకిశోరురెడ్డి అన్నారు. జగనన్న సురక్షలో బాగంగా శుక్రవారమునియోజక వర్గ కేంద్రమైన నంద్యా లోని 7,8,10,12వార్డులో సురక్ష చేపట్టారు ఇందులో ఎమ్మెల్సీ, ఇసాకుభాష, ఎంఎల్ఎ శిల్పారవిచంద్రకిశోరు ొండ్డిలు పాల్గొన్నారు. అక్కడ 11 రకాలు దృవపత్రాలను లబ్దిదారుకలు అందించారు ఈసందర్భముగా ఏర్పాటు చేసి న సమావేశములో శిల్పా మాట్లాడుతూ మన ముఖ్య మంత్రి 75ఏళ్ల స్వతంత్ర బారత దేశంలో ఏ ముఖ్యమంత్రి చెయ్యని చెయ్యబోని పనులు చేపట్టి చరిత్రము తిర గవ్రాశారని చెప్పారు. ముఖ్యంగా సంక్షేమ పలాలు అందరికీ అందాలనే తపన తో ఏకంగా సురక్ష కార్యక్రమము చేపట్టిన ఘనత అయనకు దక్కిందన్నారు. ఇలాంటి ఏ ముఖ్యమంత్రి ఇప్పటి వరకు చేపట్టలేదన్నారు. అక్కడ సమస్యను తెలుసుకుని పరిస్కారము కూడా తక్షణమే ఇప్పించి ఏకైన సియం జగనన్న అన్నారు. పథకా లకోసం దరఖాస్తు చేసుకున్న లబ్ ్దదారులకు వివిద కరాల దృవపత్రాలను అందిస్తున్నామని చెప్పారు. కేవలము పేద ప్రజల కోసమే జగనన్న సురక్ష కార్యక్రమము ప్రవేషపెట్టామని చెప్పారు.

## ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి..!

### :- బిసి హాస్టల్‌ను ప్రారంభించిన మంత్రి జయరాం



**ఆలూరు, జూలై 7, ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శుక్రవారం ఆలూరులోని ప్రగతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహాన్ని జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి వెంకటలక్ష్మమ్మ ఆధ్వర్యంలో మంత్రి గుమ్మనూరు జయరాం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడుతూ వెనుకబడ్డ నియోజకవర్గంలో విద్యార్థులు చదువుకు దూరం కాకూడదని విద్యార్థులు తక్కువగా ఉన్నారనే నెపంతో మూసివేయబడుతున్న హాస్టల్‌ను ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం తమ దృష్టికి తీసుకురావడంతో అధికారులతో మాట్లాడి ఆలూరుకు మార్చడం జరిగిందన్నారు. పక్క మండలాల నుండి వచ్చి ఆలూరులో చదివే బిసి బాలుర విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బిసి విద్యార్థుల అభివృద్ధి కొరకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు వైసిపి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, మండల కన్వీనర్ వీరేష్, జిల్లా అసిస్టెంట్ బిసి సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీనారాయణ, హాస్టల్ వెల్ఫేర్ అధికారి శివుడు, వార్డెన్‌లు సంపత్‌కుమార్, విశ్వనాథ్‌రెడ్డి, మాదప్ప, వర్రెమ్మ, అనిమిరెడ్డి, కోటేశ్వరయ్య, వలి పాల్గొన్నారు.

## గణాంక అధికారులకు కంప్యూటర్లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

**కర్నూలు, జులై 07, ప్రభాతవార్త :** జిల్లాలోని 8 మండల సహాయ గణాంక అధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన కంప్యూటర్లను పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో జిల్లాలోని 8 మండల కేంద్రాలలోని కర్నూలు ఉప గణాంక అధికారి, సహాయ గణాంక అధికారి, పెద్దకడబూరు, గూడూరు, నందవరం, కోసగి, దేవనకొండ, ఎమ్మిగనూరు, మండలాలలోని సహాయ గణాంక అధికారులకు ఈరోజు అధునాతన కంప్యూటర్లను పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ అన్నారు అధికారులు కార్యాలయాలకు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక కమిషనర్ భార్గవ తేజ, ముఖ్య ప్రణాళిక అధికారి అప్పలకొండ, సిపిఓ కార్యాలయం సహాయ సంచాలకులు జి భారతి,



కార్యాలయ సిబ్బంది ఎస్ వి రమణ, ఎస్ ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకులో మోసాలు.. తూతూమంత్రంగా తనిఖీలు..



**మద్దికెర, జూలై 7, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలోని విద్యుత్ సబ్‌స్టేషన్ పక్కనున్న భారత్ పెట్రోలియంలో మోసాలు జరుగుతున్నాయని వాహన దారుడు రమేష్ విలేకర్లకు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రూ.300లు పెట్టి పెట్రోల్ పోయించుకుంటే 50కి.మీలు కూడా రాకుండ వాహనం నిలబడిపోయిందని వాపోయాడు. వాహనాన్ని పరిశీలించగా అందులో ఉన్న పెట్రోల్ ఖాళీగా కనబడిందన్నారు. మొదట్లో పెట్రోల్ వేయించుకునేటప్పుడు మీటరు సరిగా పని చేయకుండా ఉన్నప్పుడు అనుమానం వచ్చి అడుగగా అవతల మీటర్లు చూపిస్తుందని తెలిపారన్నారు. సరే అనుకుని బయలుదేరగా మధ్యలోనే బండి నిలబడిపోయిందన్నారు. వచ్చి పెట్రోల్ బంకు బాయ్‌ని అడుగగా నాకు సంబంధం లేదు ఏం చేసుకుంటావో..చేసుకో..నీవు ఎవరైతే నాకేంటీ..అని అసభ్యకరంగా మాట్లాడడంతో పాటు యజమాని చరవాణి నంబర్ అడుగగా ఇచ్చేదే లేదని తేల్చి చెప్పాడన్నారు. ఈ బంకు నందు ఫైర్ సేఫ్టీ లేకపోవడంతో పాటు సర్వీస్ బాయ్‌కు డ్రస్సు కూడా లేదన్నారు. టాయిలెట్ సౌకర్యం లేదని వాహనాలకు షెడ్డు, రోడ్డు సౌకర్యం లేకుండ పెట్రోల్ బంకు నడుపుతున్నప్పటికీ అధికారులు చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. గతంలో తహశీల్దార్ పరిశీలించినప్పటికీ పెట్రోల్ బంకు యజమానిలో ఎలాంటి మార్పు రాలేదని ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, అధికారులు సౌకర్యాలు లేని పెట్రోల్ బంకులను సీజ్ చేయాలని ఆయన కోరారు.

## జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు ఎంతోమేలు



**వగరూరు(మంత్రాలయం), జూలై 7, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన ్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎంతోమేలు కలుగుతుందని వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని వగరూరు, వి.తిమ్మాపురం గ్రామాల్లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భీ ంరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పదకొండు రకాల సేవలను ప్రభుత్వానికి ఎటువంటి రుసుము చెల్లించకుండా ఉచితంగా పొందవచ్చని తెలిపారు. అనంతరం లబ్దిదారులకు దృవపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి, సచివాలయ కో-కన్వీనర్ రాఘవేంద్రాచారి, ఎంపిడిఓ మణి మంజరి, తహశిల్దార్ చంద్రశేఖర్, పిఆర్ఏఈ నరసింహులు, సర్పంచ్‌లులింగారెడ్డి, వీరారెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మిభాయి, ఎస్ఐ వేణుగోపాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని రైతుభరోసా కేంద్రం




**మద్దికెర, జూలై 7, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుభరోసా కేంద్రాలు ప్రవేశపెట్టి ప్రతి రైతు మండల కేంద్రానికి వెళ్లకుండ వారి గ్రామాల్లోనే వ్యవసాయానికి సంబంధించిన సమాచారం అంతా తెలుసుకునే విధంగా సిబ్బందిని నియమించారు. రైతుభరోసా కేంద్రాల్లో సిబ్బందిని కార్యకలాపాలు చేయమని పెడితే నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని బురుజుల గ్రామం నందు 11గంటలైనా రైతుభరోసా కేంద్రం తలుపులు తెరవలేదు సిబ్బంది. గ్రామంలో అనేకమంది వ్యవసాయదారులు అధికారుల రాకకోసం 11గంటల వరకు నిరీక్షించారు. ప్రభుత్వాలు బాగున్నా..పాలకులు బాగున్నా..అధికారులు మాత్రం నిర్లక్ష్యం వహించడం భాదాకరమని రైతులు వాపోతున్నారు. ఈ విషయమై వ్యవసాయ అధికారిని వివరణ కోరగా ఆ సమయం వరకు రైతుభరోసా కేంద్రం తెరవని విషయం వాస్తవమేనని అక్కడ ఉన్న సిబ్బంది సెలవుపై వెళ్లడంతో మరో సిబ్బంది అక్కడికి రావడం ఆలస్యమైంది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండ జాగ్రత్త వహిస్తామని వ్యవసాయాధికారి రవి తెలిపారు.

## కర్ణాటక వ్యక్తి దారుణ హత్య



**హొళగుంద, జూలై 7, ప్రభాతవార్త :** కర్ణాటక రాష్ట్రం శిరుగుప్ప నియోజకవర్గం సిరిగేరి మండల పరిధిలోని కురిగినూరు గ్రామానికి చెందిన రమేష్(47)అనే వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన మండల పరిధిలోని హొన్నూరు గ్రామంలో చోటుచేసుకుంది. మృతుడి భార్య సుమలత తెలిపిన వివరాల మేరకు ఇలా వున్నాయి. కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో హొన్నూరు, కురిగినూరు గ్రామాలు పక్కపక్కనే ఉన్నాయని గ్రామానికి ఆనుకుని ఉన్న హగరి వేదావతి నది వద్ద కురిగినూరు గ్రామానికి చెందిన తన భర్త రమేష్‌ను గుర్తుతెలియని వ్యక్తులు తలపై కొట్టి చంపినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న ఆలూరు సిఐ వెంకటేశ్వర్లు, హొళగుంద ఎస్ఐ శ్రీనివాసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి ఇద్దరు కూతుళ్ల రక్షిత, సుస్మితతో పాటు కుమారుడు శ్రేయస్ ఉన్నాడు. రమేష్ మృతదేహం వద్ద భార్య రోధిస్తున్న తీరు చుట్టుపక్కల వారిని తీవ్ర కంటతడి పెట్టించింది. అలాగే మృతురాలి భార్య తన భర్తను చంపిన వారిని పట్టుకుని శిక్షించాలని సిఐ, ఎస్ఐలను కోరింది.

## శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో ఆర్‌టిఐ కమీషనర్



**మంత్రాలయం, జూలై 7, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై ఆర్‌టిఐ కమీషనర్ రేపల్లె శ్రీనివాసరావు శుక్రవారం మంత్రాలయం విచ్చేశారు. రు. వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మహా రథోత ్సవంలో పాల్గొని శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం అధికారులు, పండితులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. వీరివెంట అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, ఎస్ఐ వేణుగోపాల్‌రాజు తదితరులు ఉన్నారు.